# పంచగ్రంథము

పదియవ పాఠం

## యోసేపు మరియు అతని సహోదరులు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ..... 1

నిర్మాణము మరియు విషయములు ..... 2

పితరుల మధ్య వైరస్యము (ఆది. 37:2-36) ..... 4

కోపముతో నిండిన యోసేపు సహోదరులు ..... 4

సహోదరులు యోసేపును అమ్మివేశారు ..... 5

యోసేపు యొక్క బెదిరించు పరిపాలన (ఆది. 38:1-41:57) ..... 5

కనానులో యూదా చేసిన పాపము (ఆది. 39:1-41:57) ..... 6

ఐగుప్తులో యోసేపు పొందిన సఫలత (ఆది. 39:1-41:57) ..... 7

సమాధానపడుట మరియు తిరిగి కలుసుకొనుట (ఆది. 42:1-47:12) ..... 8

మొదటి ప్రయాణము (ఆది. 42:1-38) ..... 8

రెండవ ప్రయాణము (ఆది. 43:1-45:28) ..... 9

మూడవ ప్రయాణము (ఆది. 46:1-47:12) ..... 11

యోసేపు యొక్క దయగల పరిపాలన (ఆది. 47:13-27) ..... 11

పితరుల మధ్య సామరస్యము (ఆది. 47:28-50:26) ..... 12

యాకోబు చేసిన కుటుంబ సంబంధమైన ఏర్పాట్లు (ఆది. 47:28-50:14) ..... 12

యోసేపు చేసిన కుటుంబ సంబంధమైన ఏర్పాట్లు (ఆది. 50:15-26) ..... 13

ముఖ్య అంశములు ..... 14

పంచబడిన ఉద్ఘాటనలు ..... 15

ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృప ..... 15

ఇశ్రాయేలు దేవునికి చూపవలసియుండిన స్వామిభక్తి ..... 16

ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ఆశీర్వాదములు ..... 17

ఇశ్రాయేలు ద్వారా దేవుని ఆశీర్వాదములు ..... 18

విశేషమైన ఉద్ఘాటన ..... 19

జాతీయ ఐక్యత ..... 20

జాతీయ భిన్నత్వము ..... 23

ముగింపు ..... 28





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పంచగ్రంథము

పదియవ పాఠం

యోసేపు మరియు అతని సహోదరులు

## ఉపోద్ఘాతం

పెద్ద ఆస్తులు కలిగిన కుటుంబములకు చెందిన సహోదరులు చాలాసార్లు ఎక్కువ స్వాస్థ్యము ఎవరు పొందుతారు అను విషయమును గూర్చి సంఘర్షిస్తు ఉంటారు. ఆ ఆస్తి ఒక తరము నుండి మరొక తరమునకు అందించవలసిన సమయం వచ్చినప్పుడు, ఒకప్పుడు ఒకరినొకరు అమితముగా ప్రేమించిన సహోదరి సహోదరులు కూడా ఏ విధంగా విడిపోతారంటే ఆ ప్రేమ బంధమును మరలా స్థాపించుట దేవునికి మాత్రమే సాధ్యపడుతుంది. ఇశ్రాయేలు పితరులైన, యోసేపు మరియు అతని సహోదరుల విషయములో కూడా ఇదే జరిగింది అని ఆదికాండము గ్రంథము బోధిస్తుంది. తమ తండ్రియైన యాకోబు స్వాస్థ్యము విషయములో వారి మధ్య చెలరేగిన వైరము ఎంత కఠినమైయ్యింది అంటే, దానిని పరిష్కరించుట అసాధ్యమనిపించింది. కాని ఈ పాఠంలో మనము చూడబోవుచున్నట్లు, దేవుడు యోసేపును మరియు అతని సహోదరులను సమాధానపరచి, వారి మధ్య ఉన్న ప్రేమ బంధములను పునఃస్థాపించాడు. ఈ పరిష్కారము పాత నిబంధన అంతటా ఇశ్రాయేలులోని పన్నెండు గోత్రముల మధ్య ఉన్న అనుబంధములకు మార్గనిర్దేశనం చేసింది. మరియు నేడు క్రీస్తు అనుచరుల మధ్య కూడా అనుబంధములను ఇది నిర్ధారించుచున్నది.

*పంచగ్రంథములోని* ఈ పాఠం "యోసేపు మరియు అతని సహోదరుల"ను గూర్చి చర్చించు ఆదికాండములోని భాగమునకు అంకితం చేయబడింది. ఆది. 37:2-50:26లో వ్రాయబడిన యోసేపు మరియు అతని సహోదరుల మధ్య ఉన్న సమస్యాత్మకమైన అనుబంధమును మనము వివరముగా పరిశీలన చేద్దాము.

మన ముఖ్య అంశమును చూచుటకు ముందు, ఆదికాండము గ్రంథములోని ముఖ్య విషయములను సమీక్షించుట ఉపయోగకరముగా ఉంటుంది. ఆదికాండము మూడు ప్రధానమైన భాగములుగా విభాగించబడింది అని మనము ఇతర పాఠములలో చూశాము. మోషే యొక్క వాస్తవిక శ్రోతలతో కొన్ని విశేషమైన మార్గములలో చర్చించుటకు ప్రతి భాగము రూపొందించబడింది. మొదటి భాగము ప్రాచీన చరిత్రను గూర్చినది, ఇది ఆదికాండము 1:1-11:9లో ఉన్నది. ఈ భాగములో, కనాను దేశము కొరకు ఇశ్రాయేలీయులు పొందిన పిలుపు ప్రపంచ చరిత్రలోని ఆరంభ కాలములలో దేవుడు చేసిన కార్యముల మీద ఆధారపడియున్నదని మోషే ఇశ్రాయేలీయులకు చూపాడు. రెండవ భాగము ఆదిమ పితరుల చరిత్రను నమోదు చేస్తుంది, ఇది ఆదికాండము 11:10-37:1లో ఉన్నది. ఇక్కడ, అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుల జీవితములు వాగ్దాన దేశమునకు ప్రయాణించుచున్న ఇశ్రాయేలీయులు ఎదుర్కొన్న సమస్యలకు ఎలా పరిష్కారమును ఇచ్చాయో మోషే తెలియజేశాడు. మరియు ఆదికాండము 37:2-50:26లో ఉన్న మూడవ భాగమైన తరువాతి పితరుల చరిత్ర యోసేపు మరియు అతని సహోదరులను గూర్చి తెలియజేస్తుంది. మన పాఠం ఆదికాండములో ఉన్న ఈ చివరి భాగము మీద దృష్టిపెడుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము చూడబోవుచున్నట్లు, ఆదికాండములోని ఈ భాగము కొరకు మోషే కలిగియుండిన ఉద్దేశ్యము వాస్తవిక శ్రోతలకు అనేక పాఠములను ఇచ్చింది. అయితే సాధారణంగా:

> ఇశ్రాయేలు గోత్రములు వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొని, దానిలో స్థిరపడుటకు సిద్ధపడుతుండగా వారు కలసి సామరస్యంతో ఎలా జీవించాలో యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతము వారికి బోధించింది.

యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన మన పాఠం రెండు ముఖ్యమైన భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, ఈ అధ్యాయముల యొక్క నిర్మాణమును మరియు విషయములను పరీక్షిద్దాము, అనగా వాటి యొక్క సాహిత్య నిర్మాణము మరియు విషయములు ఏకతాటి మీద ఎలా ఉంటాయో చూద్దాము. రెండవదిగా, ఇశ్రాయేలు గోత్రముల కొరకు మోషే ఉద్ఘాటించిన అనేక ముఖ్య అంశములను మరియు ఈ అంశములు నేడు ఆధునిక క్రైస్తవులకు ఏ విధంగా అనువర్తించబడతాయో చూద్దాము. ఆదికాండములోని ఈ భాగము యొక్క నిర్మాణము మరియు విషయములను పరిశీలన చేస్తు ఆరంభిద్దాము.

## నిర్మాణము మరియు విషయములు

యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతమును యెరిగిన ప్రతి ఒక్కరు దానిలో అనేక పాత్రలు, విభిన్నమైన సాంస్కృతిక నేపథ్యములు మరియు అనేక చిక్కులతో కూడిన ఉప కథాంశాలు ఉన్నాయని గుర్తిస్తారు. ఈ లక్షణములు ఎంత సంక్లిష్టమైనవంటే, వివరాలలో మునిగిపోయి దానిని ఐక్యముగా నిలబెట్టు సాహిత్య నిర్మాణము నుండి తప్పిపోవుట చాలా సులభమవుతుంది. ఈ అధ్యాయముల యొక్క నిర్మాణము మరియు విషయములు కలిసి ఎలా పని చేస్తాయో శ్రద్ధగా చూచుట మరిముఖ్యముగా ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే, యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన కథనము ఒక ఉన్నతమైన ఐక్య అభినయముగా ఉన్నది.

ఆది. 37:2-50:26లో మోషే యొక్క కథన ప్రదర్శన ఉన్నతమైన ఐక్యమైన, ఐదు-దశల అభినయమును రూపొందిస్తుంది:

- ఆది. 37:2-36లో వృత్తాంతము యొక్క ఆరంభ సమస్య యోసేపు పరిపాలన విషయములో పితరుల మధ్య ఉన్న వైరస్యమును తెలియజేస్తుంది.
- 38:1-41:57లో ఉన్న రెండవ దశ, లేక ఎదుగుచున్న క్రియ యోసేపు యొక్క బెదిరించు పరిపాలన — ఐగుప్తులో ఎదుగుచున్న అతని అధికారము — మీద దృష్టిపెడుతుంది.
- 42:1-47:12లో ఉన్న మూడవ దశ, ఈ అభినయములో మలుపుగా ఉన్నది. ఇది పితరులు సమాధానపడుటను మరియు ఐగుప్తులో తిరిగి కలుసుకొనుటను వర్ణిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

- 47:13-27లోని నాల్గవ దశ, లేక పడిపోవు క్రియ ఐగుప్తులో యోసేపు యొక్క దయగల పరిపాలనను నివేదిస్తుంది.
- మరియు 47:28-50:26లో ఉన్న అభినయము యొక్క చివరి పరిష్కారము, యోసేపు పరిపాలనలో పితరుల మధ్య ఏర్పడిన సామరస్యమును వర్ణిస్తుంది.

ఈ మధ్య దశాబ్దాలలో, ఆదికాండములోని ఈ అధ్యాయములు ఒక విశాలమైన వృత్తాకార ఖయాజంను లేక మెలికెను రూపిస్తాయని చూపుటకు అనేకమంది వ్యాఖ్యనకర్తలు ప్రయత్నించారు. ఖయాజం అనగా:

> ఒక కేంద్ర విషయమునకు ముందు మరియు తరువాత ఉన్న భాగములు ఒకదానితో మరొకటి సమాంతరముగా లేక సమతుల్యముగా ఉండు ఒక సాహిత్య నిర్మాణము.

వీటిలో అనేక ప్రయత్నములు ఈ దృక్పథమును సాగదీస్తాయి. అయితే అవి యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన నివేదికకు పొందికను కలిగించు ఒక విశాలమైన అభినయ సౌష్టవము మీద కూడా దృష్టిని పెడతాయి.

సాధారణముగా ఈ కథనము పితరుల మధ్య వైరస్యముతో ఆరంభమై అభినయము యొక్క అంతిమ పరిష్కారములో పితరుల మధ్య సామరస్యముతో ముగుస్తుంది అని చూచుట అంత కష్టమేమి కాదు.

ఐగుప్తులో యోసేపు యొక్క బెదిరించు పరిపాలన అను ఎదుగుచున్న క్రియ ఐగుప్తులో యోసేపు యొక్క దయగల పరిపాలన అను పడిపోవుచున్న క్రియతో సమతుల్యము చేయబడుతుంది. ఐగుప్తులో జరిగిన సమాధాన కార్యము మరియు పునఃఐక్యత మలుపుగాను, లేక కీలుగాను — వైరస్యము మరియు భయము నుండి దయ మరియు సామరస్యము వైపుకు మార్పు — ఉన్నది. మోషే తెలియపరచిన క్రమములోనే మనము ఈ ఉపాఖ్యానములను చూద్దాము. అయితే యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతములో అనేక వివరములను మనము పరీక్షించుచుండగా, ఈ సామాన్య అభినయ సౌష్టవమును అర్థము చేసుకొనుట మనకు సహాయపడుతుంది.

యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతములోని విషయములు ఆదికాండములోని ఇతర భాగములన్నిటి కంటే ఎక్కువగా సాహిత్య సంక్లిష్టతను కనుపరుస్తాయి. దీనిలో ఒక సుదీర్ఘమైన పాత్రల పట్టిక ఉంది మరియు ఇది ముక్కోణ, మార్పు చెందు పాత్రలుగా వీరిలో చాలామందిని కనుపరుస్తుంది. సన్నివేశములు చాలా స్పష్టముగా చిత్రీకరించబడ్డాయి. వక్రోక్తి, హాస్యము మరియు విషాదము వృత్తాంతము అంతటా కనిపిస్తుంది. ఈ కథనములో ఇతర సన్నివేశములను జ్ఞాపకము చేసుకొను మరియు వాటి కొరకు ఎదురుచూసే అనేక నాటకీయమైన మలుపులు కలిగిన సన్నివేశములు ఉన్నాయి. ఈ విధంగా, ఈ పాఠంలో మనము చూడగలిగిన వాటి కంటే ఎక్కువగా అనేక విషయములను పరిగణించునట్లు ఆదికాండములోని ఈ భాగము వాస్తవిక ఇశ్రాయేలీయ శ్రోతలకు పిలుపునిచ్చియుంటుంది. కాబట్టి, సమయమును దృష్టిలో ఉంచుకొని, ప్రతి అధ్యాయములోని విషయములను గూర్చి కొన్ని వ్యాఖ్యలను మాత్రమే మనము చేద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## పితరుల మధ్య వైరస్యము (ఆది. 37:2-36)

ఆదికాండము 37:2-36లో యోసేపు యొక్క భవిష్యత్ పరిపాలన విషయములో పితరుల మధ్య కలిగిన వైరస్యము అను ఆరంభ అభినయ సమస్యతో మోషే ఈ కథనమును ఆరంభిస్తాడు. ఈ ఆరంభ అధ్యాయములో రెండు భాగములు ఉన్నాయి మరియు యోసేపు కుటుంబములోని వైరస్యం క్రమేనా ఎలా పెరిగిందో ఈ భాగములు చూపుతాయి. 37:2-11లో ఉన్న మొదటి భాగము, యోసేపు ఏ విధంగా తన సహోదరులకు మాటిమాటికి కోపము పుట్టించాడో తెలియజేస్తుంది. మరియు 12-36 వచనములలో ఉన్న రెండవ భాగము, సహోదరులు యోసేపును బానిసగా అమ్మివేసిన వృత్తాంతమును తెలియజేస్తుంది. యోసేపు తన సహోదరులకు ఏ విధంగా కోపము పుట్టించాడో చూస్తూ ఆరంభిద్దాము.

### కోపముతో నిండిన యోసేపు సహోదరులు

మోషే యోసేపును మొదటిగా తండ్రి ద్వారా అమితముగా ప్రేమించబడిన యౌవ్వనునిగా పరిచయం చేస్తాడు. ఉదాహరణకు, 3వ వచనములో, యాకోబు యోసేపుకు ఒక విచిత్రమైన నిలువుటంగీ ఇచ్చాడు మరియు అది అతని సహోదరులలో అసూయను కలుగజేసింది. “వారు అతనిమీద పగపట్టి, అతనిని క్షేమ
సమాచారమైనను అడుగలేకపోయిరి” అని 4వ వచనము సెలవిస్తుంది. తరువాత, పరిస్థితులను మరింత కఠినము చేయునట్లు, రెండు అదనపు సందర్భాలలో, తాను భవిష్యత్తులో కుటుంబమంతటికి నాయకుడు కాబోవుచున్నాడని తాను చూసిన కలలను గూర్చి యోసేపు అతిశయపడ్డాడు. ఈ కారణము చేత యోసేపు సహోదరులు అతని మీద “మరింత పగబట్టిరి” అని 5 మరియు 8వ వచనములో మోషే వ్రాశాడు. మరియు “అతని సహోదరులు అతని మీద అసూయపడిరి” అని 11వ వచనము సెలవిస్తుంది.

> యోసేపు మరియు అతని సహోదరులకు మధ్య కలిగిన వైరస్యమునకు రెండు కారణములను నేను చూడగలను. మొదటిది, యోసేపు తండ్రి అతని కొరకు ఒక అద్భుతమైన నిలువుటంగీని కుట్టించాడు, మరియు ఆ అంగీని చూసి, అతని సహోదరులు ఇలా అనుకొనియుంటారు, “అది నాకు దొరికితే బాగుంటుంది అనుకుంటాను. అది నాదవ్వాలి.” మరియు మనలను మనము పరిశీలన చేసికొనినప్పుడు, ఈ సమాజములో కూడా ఇతరులు మంచి జీవితములను జీవిస్తున్నారు కాబట్టి వైరస్యము ఉంది మరియు కొందరు ఈ విధంగా ప్రశ్నించినప్పుడు మనము వైరస్యమును చూస్తాము, “నా పరిస్థితి ఆ వ్యక్తి వలె ఎందుకు లేదు?” సంఘములో కూడా దీనిని మనము చూస్తాము. కొందరు అనారోగ్యులుగాను మరికొందరు ఆరోగ్యవంతులుగాను ఉండుట చూసినప్పుడు, మనము ఇలా ప్రశ్నిస్తాము, “నాకు ఆరోగ్యము ఎందుకు లేదు?” కాబట్టి, ఇతరుల యొద్ద లేనప్పుడు యోసేపుకు ఉత్తమమైనదానిని ఇచ్చుట, వైరస్యమును కలిగించింది. రెండవది: పతనమైన మానవ స్వభావము. సహోదరులు అసూయపడ్డారు, మరియు అతని సహోదరుడు ఉత్తమమైన దానిని కలిగియున్నాడు కాబట్టి, ఆ అంగీ వారి వస్త్రముల కంటే అందముగా ఉన్నది కాబట్టి

**వారు అసూయపడ్డారు. మరియు అసూయ అను బీజము మనందరిలో ఉంటుంది. ఆ సహోదరులు మాత్రమే కాదు, మనలో కూడా అది ఉంది. కాని క్రైస్తవులముగా మొదట దానిని గుర్తించుటకు మరియు అసూయ పాపమని తెలుసుకొని దానిని విడిచిపెట్టుటకు మనము పిలువబడితిమి.**

రెవ. డా. సైప్రియాన్ కే. గుచైండ

యోసేపు తన సహోదరులకు కోపము పుట్టించుట ద్వారా పితరుల మధ్య కలిగిన వైరస్యమును తెలియజేసిన తరువాత, 37:12-36లో ఉన్న రెండవ భాగము మీద మోషే దృష్టిపెట్టాడు. సహోదరులు యోసేపును బానిసగా అమ్మివేసిన విధానమును వివరించు ఒక క్లుప్త కథనము ఈ వచనములలో ఉన్నది.

### సహోదరులు యోసేపును అమ్మివేశారు

సహోదరులు యోసేపును పట్టుకొని, విచిత్రమైన అంగీని అతని శరీరము మీద నుండి తొలగించి, అతనిని చంపుటకు ప్రయత్నించినట్లు ఇక్కడ మనము చూస్తాము. జ్యేష్ఠుడైన రూబేను యోసేపును కాపాడుటకు ప్రయత్నించి విఫలమైయ్యాడు. కాని చివరికి, యోసేపును చంపుటకు బదులుగా అతనిని బానిసగా అమ్మివేయాలని యూదా ఇతరులను ఒప్పించాడు. యోసేపును అడవి మృగములు చంపివేశాయని సహోదరులు యాకోబుకు ఇచ్చిన విషాదకరమైన మరియు మోసపూరితమైన నివేదికతో ఈ ఉపాఖ్యానము ముగుస్తుంది. సహోదరులు యాకోబుకు రక్తపు మరకలు గల యోసేపు యొక్క అంగీని ఇచ్చారు మరియు యాకోబు విలపించుట ఆరంభించాడు.

ఈ రెండు ఉపాఖ్యానములు కలిసి యోసేపు మరియు అతని సహోదరుల యొక్క వృత్తాంతమునకు మార్గమును సిద్ధపరచు ఒక నాటకీయ సమస్యను పరిచయం చేస్తాయి. ఇశ్రాయేలు గోత్ర పితరుల మధ్య విషాదకరమైన వైరస్యమునకు ఇది ఆరంభమైయున్నది.

యోసేపు యొక్క భవిష్యత్ పరిపాలన విషయములో పితరుల మధ్య తలెత్తిన వైరస్యమును గూర్చిన సమస్యను ఆరంభించిన తరువాత, మోషే రెండవ దశలోనికి వెళ్లాడు. 38:1-41:57లో, యోసేపు బెదిరించు పరిపాలన యొక్క ఆరంభమును గూర్చి మోషే తెలియజేశాడు.

## యోసేపు యొక్క బెదిరించు పరిపాలన (ఆది. 38:1-41:57)

ఈ దశలో, ఈ వృత్తాంతములోని పాత్రలలో లేని మెళకువలను శ్రోతలకు ఇచ్చుట ద్వారా మోషే ఇక్కడ ఒక నాటకీయ వక్రోక్తిని ఉపయోగించాడు. మొదటిగా, కనానులో నివసించిన యోసేపు సహోదరులు — ఇక్కడ వారికి యూదా ప్రతినిధిగా ఉన్నాడు — తమపై ఆధిపత్యమును సంపాదించకుండా యోసేపును నిలువరించామనే పూర్ణ నిశ్చయతను కనుపరచారు. కాని, ఇతర పాత్రలకు తెలియకుండానే, చాలా దూరమున ఐగుప్తులో యోసేపు పరిపాలన ఎదుగుతుంది. యోసేపు అనుభవించిన బానిసత్వమును దేవుడు తన కుటుంబముపైన అతనిని హెచ్చించుటకు మార్గముగా ఉపయోగించుకున్నాడు.

యోసేపు యొక్క బెదిరించు పరిపాలన రెండు ముఖ్యమైన భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, కనానులో యూదా తామారుకు విరోధముగా చేసిన పాపమును 38:1-30 వర్ణిస్తుంది. తరువాత, 39:1-41:57లో, ఐగుప్తులో యోసేపు పొందిన సఫలతను గూర్చి మనము నేర్చుకుంటాము. కనానులో యూదా చేసిన పాపమును మొదట చూద్దాము.

### కనానులో యూదా చేసిన పాపము (ఆది. 39:1-41:57)

మునుపటి ఉపాఖ్యానములో యోసేపును తన సహోదరులు హతమార్చకుండా రూబేనుగాక యూదా వారిని ఆపాడు కాబట్టి ఈ అధ్యాయములో యూదా కేంద్ర బిందువయ్యాడు. కాబట్టి, సహోదరుల మధ్య ఉన్నతమైన గౌరవమును కలిగియున్న యాకోబు కుమారుని క్రియలను ఈ భాగము తెలియజేస్తుంది. కనానులో యూదా చేసిన పాపమును గూర్చిన ఉపాఖ్యానము 38:1-5లోని యూదా కుమారుల జననమును గూర్చిన నివేదికలతో ఆరంభమవుతుంది. యూదా కనానీయురాలైన స్త్రీని వివాహము చేసుకున్నాడు అని తెలుపు 2వ వచనము నైతిక భాషను ఆరంభిస్తుంది.

6-11 వచనాలలో యూదా కుమారులు మరియు తామారును గూర్చిన కథనమును మనము చూస్తాము. మొదటిగా, యూదా తన జ్యేష్ఠ కుమారుడైన ఏరునకు తామారునిచ్చి వివాహము చేశాడు. ఏరు మరణించినప్పుడు, యూదా తన రెండవ కుమారుడైన ఓనానును తామారుకు ఇచ్చాడు. లేవిరెట్ వివాహ ఆచారము, లేక బిడ్డలు లేని విధవను చనిపోయిన భర్త సహోదరుడు వివాహము చేసుకొను ఆచారము, ద్వితీ. 25:5-10లో ఆజ్ఞాపించబడింది. ఈ ఆచారము చనిపోయిన సహోదరుని కొరకు ఒక వారసుని ఇస్తుంది, మరియు విధవను భద్రపరుస్తుంది. అయితే 9వ వచనములో, తామారుకు బిడ్డనిచ్చుటకు ఓనాను నిరాకరించాడు. కాబట్టి, 10వ వచనములో, దేవుడు ఓనాను జీవితమును కూడా తీసుకున్నాడు. కాబట్టి తన మూడవ కుమారుడైన, షేలాకు కూడా అదే గతిపడుతుంది అని యూదా భయపడ్డాడు. కాబట్టి, షేలా తామారును వివాహము చేసుకొనుటను అతడు నిరాకరించాడు. బదులుగా, అతడు తామారును అవమానపరచునట్లు ఆమె తండ్రి ఇంటికి పంపివేశాడు.

తామారు యూదాను లయపరచిన కథనమును 12-26 వచనములలో మనము చూస్తాము. ఆమె షేలాతో వివాహము చేసుకొనుట సాధ్యము కాదని తామారు గ్రహించినప్పుడు, ఆమె ఒక వేశ్యగా మారువేషము వేసి, యూదాను లయపరచింది. కుదువగా యూదా యొక్క ముద్రయు, దాని దారమును మరియు అతని చేతికర్రను ఇవ్వమని ఆమె అతనిని మాయ చేసింది. 24-26 వచనముల ప్రకారం, మూడు నెలల తరువాత, తామారు గర్భవతియైనదని యూదా తెలుసుకొని, కోపముతో రగిలిపోయి ఆమెను చంపమని ఆజ్ఞ ఇచ్చాడు. అయితే తామారు యూదా తనకు ఇచ్చిన ముద్రను, దాని దారమును మరియు చేతికర్రను రుజువుగా చూపించింది. తాను చేసిన పనిని యూదా గ్రహించినప్పుడు, తన అపరాధమును అతడు ఒప్పుకున్నాడు. ఆది. 38:26లో యూదా చెప్పిన మాటలను వినండి:

> నేను నా కుమారుడైన షేలాను ఆమెకు ఇయ్యలేదు గనుక ఆమె నాకంటె నీతిమంతురాలని [చెప్పెను] (ఆది. 38:6).

ఈ వచనము సూచించుచున్నట్లు, తామారు చేసిన దాని కంటే తన పాపము ఘోరమైనదని పితరుడైన యూదా ఒప్పుకున్నాడు. మరియు తాను వినయముతో చేసిన ఒప్పుకోలు మరియు

పశ్చాత్తాపము ద్వారా అతడు మాదిరిని చూపాడు. ఈ మారుమనస్సు కారణంగా, తామారుకు విరోధముగా యూదా చేసిన పాపమును గూర్చిన వృత్తాంతము యొక్క ముగింపు అనుకూలముగా మారింది. కనానీయురాలైన స్త్రీ ద్వారా యూదాకు కలిగిన కుమారులను గూర్చిన ఆరంభ భాగమునకు భిన్నముగా 27-30 వచనములలో మోషే ఈ భాగమును తామారు ద్వారా యూదాకు కలిగిన కుమారులను గూర్చి నివేదిస్తు ముగిస్తాడు. పెరెసు మరియు జెరహులు యూదా గోత్రములో ప్రాముఖ్యమైన వారైయ్యారు.

కనానులో యూదా చేసిన పాపములోని సన్నివేశములను మనస్సులో ఉంచుకొని, యోసేపు చేసిన బెదిరించు పరిపాలనకు సంబంధించిన రెండవ భాగమును మనము చూద్దాము. ఆది. 39:1-41:57లోని ఈ భాగము ఐగుప్తులో యోసేపు పొందిన సఫలతను గూర్చిన ఒక సుదీర్ఘమైన కథనము.

## ఐగుప్తులో యోసేపు పొందిన సఫలత (ఆది. 39:1-41:57)

ఈ భాగము మూడు ప్రధానమైన భాగములుగా విభాగించబడుతుంది. 39:1-23లోని మొదటి భాగము యోసేపు పోతీఫరు గృహములో నుండి చెరసాలలోనికి వెళ్లుటను గూర్చి నివేదిస్తుంది. యోసేపు ఐగుప్తునకు వెళ్లిన తరువాత, అతడు వెంటనే పోతీఫరు దయను పొంది అతని కుటుంబమును పాలించాడు. అయితే పోతీఫరు భార్య యోసేపును లయపరచుకొనుటకు ప్రయత్నించింది. ఆమె విఫలమైనప్పుడు, యోసేపు ఆమెపై అత్యాచారము చేశాడని అతనిని నిందించింది. యోసేపు ఆమె ప్రయత్నములను ప్రతిఘటించినప్పటికీ, పోతీఫరు తన భార్య వేసిన అపనిందలను నమ్మాడు. అతడు యోసేపును ఫరో చెరసాలలో ఉంచాడు, అక్కడ యోసేపు వెంటనే చెరసాల నాయకుని యొక్క దయను పొందాడు. యూదా తామారుతో చేసిన పాపము తరువాత వెంటనే ఈ ఉపాఖ్యానము లిఖించబడింది కాబట్టి, ఇది ఇంతకుముందు ఉన్న యూదా యొక్క అనైతికతకు మరియు యోసేపు యొక్క నైతిక పవిత్రతకు మధ్య భిన్నత్వమును చూపుతుంది.

> యూదా మరియు తామారులను గూర్చిన వృత్తాంతమును నేను చదివినప్పుడు, నేను కొంత కట్టింగ్ అండ్ పేస్టింగ్ చెయ్యాలని, ఈ వృత్తాంతమును తీసుకొనివెళ్లి మరొక చోట పెట్టాలని అనుకుంటాను. కాని, మీరు నేపథ్యమును ఒకసారి చదివినప్పుడు, యోసేపు వృత్తాంతమును ఆరంభించిన తరువాత దేవుడు ఆ వృత్తాంతమును ఇక్కడ ఎందుకు ఉంచాడో ఖచ్చితముగా అర్థమవుతుంది. ఒక అవినీతిపరుడు మరియు నీతిమంతుడు మధ్య భిన్నత్వమును ఆయన చూపగోరాడని నేననుకుంటాను. పోతీఫరు భార్య యొక్క లైంగిక శోధనలను ఎదురించుటకు యోసేపు ఇష్టపడ్డాడు. కాని యూదా ఉద్దేశ్యపూర్వకముగా వేశ్య వృత్తిలో, వాస్తవానికి మతపరమైన దేవదాస వేశ్యవృత్తిలో పాలుపంచుకున్నాడు. కాబట్టి ఈ విధంగా మీరు భిన్నత్వమును చూడవచ్చు, మరియు యోసేపు జ్యేష్ట కుమారుడు కానప్పటికీ, తన కుటుంబమును నీతి మార్గములలో నడిపించువాడు అతడు కాబట్టి దేవుడు అతనిని రెండింతల ఆశీర్వాదముతో దీవించాడు.
>
> — డా. స్టీఫెన్ జే. బ్రామర్

రెండవదిగా, 40:1-41:45లో, యోసేపు చెరసాలలో నుండి ఫరో కోటలోనికి వెళ్లాడు. ఈ భాగములో, ఫరో అధికారుల యొక్క కలలను అనువదించుట ద్వారా యోసేపు అధికారమును ఎలా సాధించాడో మోషే వివరించాడు. తరువాత, అతడు ఏడు సంవత్సరముల సమృద్ధి మరియు ఏడు సంవత్సరముల కరవును గూర్చి ఫరో చూసిన కలలను అనువదించాడు.

41:46-57లో ఉన్న మూడవ భాగములో, ఫరో కోటలో నుండి యోసేపు యొక్క పరిపాలనను మోషే క్రోడీకరించాడు. ఈ భాగములో, ఐగుప్తులో కేవలము ఫరోకు మాత్రమే క్రింద స్థానములో ఉండినవాడై యోసేపు అనేక విధాలుగా కనుపరచిన అధికారమును మోషే నివేదించాడు. యోసేపు పొందిన సఫలతలోని ప్రతి భాగములో, యోసేపు తన సొంత జ్ఞానముతోగాక, దేవుని హస్తము ద్వారా అధికారమును చేజిక్కించుకున్నాడని మోషే స్పష్టము చేశాడు.

యోసేపు యొక్క భవిష్యత్ పరిపాలన విషయములో పితరుల మధ్య కలిగిన వైరస్యమును, ఐగుప్తులో యోసేపు యొక్క బెదిరించు పరిపాలనను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఈ వృత్తాంతము యొక్క ముఖ్యమైన మలుపును ఇప్పుడు మనము చూడవలసియున్నది: ఆది. 42:1-47:12లో నమోదు చేయబడిన, ఐగుప్తులో పితరులు సమాధానపడుట మరియు తిరిగి కలుసుకొనుట.

## సమాధానపడుట మరియు తిరిగి కలుసుకొనుట (ఆది. 42:1-47:12)

సమాధానపడుట మరియు తిరిగి కలుసుకొనుటను గూర్చిన ఈ ముఖ్యమైన కథనములో యోసేపు కుటుంబము కనాను నుండి ఐగుప్తునకు చేసిన మూడు దగ్గర సంబంధము కలిగిన ప్రయాణములు ఉన్నాయి. ఆదికాండము 42:1-38లోని మొదటి ప్రయాణము. 43:1—45:28లో ఉన్న రెండవ ప్రయాణము. 46:1—47:12లో ఉన్న మూడవ ప్రయాణము. మొదటి ప్రయాణమును చూస్తూ ఆరంభిద్దాము.

### మొదటి ప్రయాణము (ఆది. 42:1-38)

ఈ మూడు కథనములలోను మొదటి ప్రయాణము అత్యంత సులువైనది మరియు దీనిని మూడు భాగములుగా విభాగించవచ్చు. మొదటిగా, 42:1-5లో, గొప్ప కరవు సంభవించుట వలన సహోదరులు కనాను నుండి ఐగుప్తునకు వెళ్లారు. ఈ భాగములో, బెన్యామీను మినహా యోసేపు సహోదరులందరినీ ఆహారము కొనుగోలు చేయుటకు యాకోబు ఐగుప్తుకు పంపాడు.

42:6-28లో ఉన్న రెండవ భాగము యోసేపు తన సహోదరులను మొదటిగా గుర్తించినప్పుడు ఐగుప్తులో జరిగిన సన్నివేశములను గూర్చి తెలియజేస్తుంది. యోసేపు తన గుర్తింపును బయలుపరచలేదు, కాని బెన్యామీనును తీసుకొని రమ్మని వారిని కనానుకు తిరిగి పంపుట ద్వారా అతడు తన సహోదరుల యొక్క స్వభావమును పరీక్షించగోరాడు. మొదటిగా, బెన్యామీను ఐగుప్తునకు వచ్చునంత వరకు ఒకరు తప్ప మిగిలిన వారంతా చెరసాలలో ఉండాలని యోసేపు బెదిరించాడు. ఫలితంగా, వారు చేసిన క్రియలకు ఫలములు పొందు సమయం వచ్చింది అని సహోదరులు గ్రహించుట ఆరంభించారు. 42:21లో వారు ఒకనితో ఒకడు చెప్పుకొనిరి: "నిశ్చయముగా మన సహోదరుని యెడల మనము చేసిన అపరాధమునకు శిక్షపొందుచున్నాము." మూడు రోజులు తరువాత, యోసేపు షిమ్యోను మినహా మిగిలినవారందరినీ బెన్యామీనును తెచ్చుటకు పంపివేశాడు. వారి సంచులు ధాన్యముతో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

*మరియు* ధాన్యమును కొనుగోలు చేయుటకు వారు తమతో కూడా తెచ్చిన వెండితో నింపబడాలని అని అతడు ఆజ్ఞాపించాడు. సహోదరులు తిరుగు ప్రయాణము చేయుచున్నప్పుడు, వారిలో ఒకడు తన సంచిలో వెండి ఉండుట చూశాడు. సహోదరులు భయపడి 28వ వచనములో ఇలా ఆశ్చర్యపోయారు, “ఇదేమిటి? దేవుడు మనకిట్లు చేసెను.”

29-38 వచనములలో ఉన్న మూడవ భాగము, సహోదరులు కనానుకు తిరిగివచ్చిన తరువాత ఏమి జరిగిందో నివేదిస్తుంది. బెన్యామీనును తమతో కూడా ఐగుప్తుకు పంపవలెనని తమ తండ్రిని ఒప్పించుటకు వారు ప్రయత్నించారుగాని, యాకోబు నిరాకరించాడు. కాబట్టి, సహోదరులు కనానులో ఉండిపోయారు.

## రెండవ ప్రయాణము (ఆది. 43:1-45:28)

మొదటి ప్రయాణమును క్లుప్తంగా చూశాము కాబట్టి, ఆదికాండము 43:1-45:28లో ఉన్న రెండవ ప్రయాణములోని సన్నివేశములను చూద్దాము. ఇది మొదటి ప్రయాణము కంటే సంక్లిష్టమైనదిగా ఉన్నప్పటికీ, రెండవ ప్రయాణము కూడా మూడు ప్రధానమైన భాగములుగా విభజించబడింది. 43:1-14లోని మొదటి భాగము, ఐగుప్తునకు సహోదరులు ప్రయాణము చేయుటకు ముందు సమయమును గూర్చి మాట్లాడుతుంది. వారి వద్ద ఆహార ధాన్యములు అయిపోయిన తరువాత, తన సహోదరులతో బెన్యామీనును ఐగుప్తుకు పంపుటకు యాకోబు చివరికి ఒప్పుకున్నాడు.

43:15-45:24లోని రెండవ భాగము, ఐగుప్తులో జరిగిన సన్నివేశముల యొక్క సుదీర్ఘమైన వర్ణనలను కలిగియుంటుంది. 43:15-34లో మొదటిగా, యోసేపు తన గృహములో సహోదరుల కొరకు ఒక గొప్ప విందును చేసి వారికి స్వాగతం పలికాడు. అయితే, అతడు తన గుర్తింపును మాత్రం రహస్యంగానే ఉంచాడు. 43:30 ప్రకారం, బెన్యామీనును చూసి యోసేపు *ఎంతగా* కరిగిపోయాడంటే, అతడు ఆ గదిని విడిచి రహస్యముగా ఏడ్చుటకు వెళ్లాడు.

44:1-13లో, యోసేపు తన సహోదరులను మరొకసారి పరీక్షించాడు. వారి సంచులను దాన్యముతోను వెండితోను నింపి, బెన్యామీను సంచిలో మాత్రం వెండి గిన్నెను పెట్టమని అతడు తన సేవకులకు ఆజ్ఞ ఇచ్చాడు. తరువాత యోసేపు తన సహోదరులను కనానుకు పంపివేశాడు. కాని యోసేపు ఆజ్ఞ ప్రకారం, ఒక సేవకుడు సహోదరులను వెంబడించి వారిని పట్టుకున్నాడు. అతడు బెన్యామీను సంచిలో వెండి గిన్నెను “కనుగొని,” సహోదరులను యోసేపు ఇంటికి తిరిగి తీసుకొని వచ్చాడు.

14-34 వచనములలో, యూదా యోసేపును కనికరము కొరకు వేడుకొని, 16వ వచనములో ఇలా సెలవిచ్చాడు: “దేవుడే నీ దాసుల నేరము కనుగొనెను.” తరువాత యూదా బెన్యామీను స్థానములో తాను ఐగుప్తులో ఉంటానని నిస్వార్ధముగా ప్రతిపాదించాడు. యూదా చేసిన వినమ్ర విన్నపమును విని యోసేపు కరిగిపోయాడు. తరువాత 45:1-15లో, యోసేపు తుదకు తన గుర్తింపును తన సహోదరులకు బయలుపరచాడు. 45:2 ఈ విధంగా సెలవిస్తుంది, “[యోసేపు] ఎలుగెత్తి యేడ్వగా ఐగుప్తీయులును ఫరో యింటివారును వినిరి.” “మిమ్మును ఆశ్చర్యముగ రక్షించి దేశములో మిమ్మును శేషముగా నిలుపుటకును ప్రాణముతో కాపాడుటకును దేవుడు మీకు ముందుగా నన్ను [ఐగుప్తు]కు నడిపించెను” అని 7వ వచనములో యోసేపు వివరించాడు. తరువాత తమ తండ్రియైన యాకోబును ఐగుప్తుకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తీసుకొని రమ్మని అతడు తన సహోదరులను ఆజ్ఞాపించాడు. 14-15 వచనములలో యోసేపు మరియు బెన్యామీను హత్తుకొని విలపించుటతో మరియు యోసేపు సహోదరులందరినీ ముద్దుపెట్టుకొని వారితో మాట్లాడుటతో ఈ సన్నివేశము ముగుస్తుంది.

> యోసేపు వృత్తాంతములోని మధ్య భాగము యోసేపు మరియు అతని సహోదరుల మధ్య జరిగిన సమాధానమును గూర్చినది. అతడు అప్పటికే ఐగుప్తుకు వెళ్లాడు, సంఘర్షణలను ఎదుర్కొన్నాడు, కరవు కాలములో ఆహారము కొరకు యోసేపు సహోదరులు వచ్చారు, కాని వీటన్నిటి మధ్యలో, ముఖ్యముగా 45వ అధ్యాయములో, ఈ అద్భుతమైన చిత్రము ఉన్నది — ఇది నిజముగా అద్భుతమైనది — ఇది ఆదికాండము పుస్తకమంతటిలో అత్యంత నాటకీయమైన మరియు భావనాత్మకమైన భాగమైయున్నది, మరియు ఈ భాగములో యోసేపు మరియు అతని సహోదరులు చివరికి సమాధానపడతారు. మరియు వారు ఒకరినొకరు హత్తుకొనుట మీరు చూస్తారు మరియు వారు ఏడ్చుచున్నారు, ఏడ్చుచున్నారు, ఇంకా ఏడ్చుచున్నారు. వారు ఈ అధ్యాయములో మరియు కొంత వరకు ముందు అధ్యాయములో ఎంత ఏడ్చారంటే, చుట్టూ ఉన్న ఐగుప్తీయులు ఈ ఏడ్పులను అర్థము చేసుకోలేక ఆశ్చర్యపోయారు. అంతకు ముందు సహోదరుల మధ్య ఎంత వైరస్యము ఉన్నదో కాని, ఆ క్షణంలో మాత్రం వారు సంపూర్ణముగా ఐక్యమైపోయారు, కాబట్టి ఇది ఒక అమోఘమైన సందర్భము. మొదటిగా, యోసేపు తన సహోదరులను పరీక్షించి వారు మారిపోయినట్లు గమనించాడు కాబట్టి ఈ ఐక్యత జరిగింది. తన ప్రాణమును తీయజూచి, తండ్రిని మోసము చేసినట్లు వారు మునుపటి వారి వలె లేరు. వారు మార్పు చెందారు, మరియు వారిలో యూదా వంటివారు కొందరు, మార్పుచెందిన వారి వలె కనిపించారు... ఈ సహోదరులు మారిపోయారు మరియు యోసేపు కూడా మారిపోయాడు అను సత్యములో నుండి సమాధానము పుట్టింది. అతడు తన కలలను గూర్చి అతిశయపడిన మరియు సహోదరులను విసిగించు అనేక కార్యములను చేసిన గర్వముగల యౌవ్వనుని నుండి అధికారము కలిగియుండి కూడా కనికరము చూపువానిగా మారిపోయాడు. మరియు ఆ అధ్యాయములలో ఈ మార్పులు జరుగుట మీరు చూస్తారు, లేక ఆ అధ్యాయములలో, వారు ఒకరినొకరు పట్టుకొని విలపించుట మోషే దినములలో నివసించిన ఇశ్రాయేలీయుల మనస్సులలో గొప్ప చలనమును కలిగించియుంటుంది.
>
> — డా. రిచర్డ్ ఎల్. ప్రాట్, జూ.

తరువాత, 45:16-24లో, యాకోబును తీసుకొని వచ్చుటకు తన సహోదరులను పంపమని ఫరో యోసేపును ఆజ్ఞాపించాడు. మరియు 20వ వచనములో ఫరో యోసేపుకు ఇలా వాగ్దానము చేశాడు: "ఐగుప్తు దేశమంతటిలోనున్న మంచి వస్తువులు మీవే అగును." యోసేపు తన సహోదరులను ఒక

చోటికి చేర్చి తాము నూతనముగా కనుగొనిన సామరస్యములో కొనసాగమని వారిని సూచించాడు. 24వ వచనములో యోసేపు వారిని "మార్గమందు కలహపడకుడి" అని హెచ్చరించాడు.

45:25-28లో ఉన్న రెండవ ప్రయాణములోని చివరి భాగములో సహోదరులు కనానుకు తిరిగివచ్చారు. ఐగుప్తులో జరిగిన విషయములను వారు యాకోబుకు చెప్పారు, మరియు యాకోబు వారితో ఐగుప్తునకు తిరిగివెళ్లుటకు ఒప్పుకున్నాడు.

మొదటి ప్రయాణము మరియు రెండవ ప్రయాణములో పితరుల మధ్య కలిగిన సమాధానమును మరియు తిరిగి కలుసుకొనుటను మనము చూశాము కాబట్టి. ఆదికాండము 46:1-47:12లో ఉన్న మూడవ ప్రయాణమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

### మూడవ ప్రయాణము (ఆది. 46:1-47:12)

మూడవ ప్రయాణము రెండు ప్రధానమైన భాగములుగా విభాగించబడింది. మొదటిగా, 46:1-27 సహోదరులు ఐగుప్తుకు చేసిన మరొక ప్రయాణమును నివేదిస్తుంది, కాని ఈ సారి యాకోబు కూడా వారితో వెళ్లాడు. 1-7 వచనములలో, ప్రయాణ ప్రణాళికను మరియు ఐగుప్తులో తనను ఆశీర్వదిస్తానని దేవుడు యాకోబుకు ఇచ్చిన నిశ్చయతను గూర్చి మనము నేర్చుకుంటాము. ప్రయాణ క్రమము తరువాత 46:8-27లో, ఐగుప్తునకు వెళ్లిన యాకోబు కుమారులు మరియు మనమండ్లను గూర్చిన పట్టికతో ముగుస్తుంది.

రెండవదిగా, మొదటి మరియు రెండవ ప్రయాణములలో వలెనె, 46:28-47:12 కూడా ఐగుప్తులో జరిగిన సన్నివేశములను గూర్చి తెలియజేస్తుంది. 46:28-30 యూదా ప్రముఖ పాత్ర పోషించిన యాకోబు మరియు యోసేపులు తిరిగి కలుసుకొనుటను గూర్చి మాట్లాడుతుంది. దీని తరువాత, 46:31-47:12లో, ఫరో యోసేపు కుటుంబమును ఆహ్వానించి, యోసేపు సమక్షములో గోషెను ప్రాంతములో నివసించుటకు వారికి అనుమతినిచ్చాడు.

పితరులు సమాధానపడుటను మరియు తిరిగి కలుసుకొనుటను గూర్చి వ్రాసిన తరువాత, మోషే తన వృత్తాంతములోని నాల్గవ దశ, లేక పడిపోవుచున్న క్రియలోనికి వచ్చాడు. ఆది. 47:13-27లో, ఐగుప్తులో యోసేపు చేసిన దయగల పరిపాలనను గూర్చి మోషే మాట్లాడాడు.

## యోసేపు యొక్క దయగల పరిపాలన (ఆది. 47:13-27)

47:13-26లో, కాలక్రమములో కరవు మరింత కఠినముగా మారింది అని మనము నేర్చుకుంటాము. యోసేపు ఐగుప్తు మరియు కనాను అంతటా ఆహారమును సమకూర్చి పెట్టాడు. మరియు ఆహారమునకు బదులుగా ఐగుప్తు మరియు కనానీయ ప్రజల యొక్క భూములను మరియు పశువులను కొనుగోలు చేసి అతడు ఫరో అధికారమును మరింత బలపరచాడు. ఈ క్రమములో, అతడు అనేక బ్రదుకులను కూడా కాపాడాడు.

ఈ వృత్తాంతము చివరిలో, ఆది. 47:27లో, యోసేపు పరిపాలన యాకోబు మరియు అతని కుమారులకు ఏ విధంగా ప్రయోజనకరముగా మారినదో మోషే వ్యాఖ్యానించాడు. మోషే ఇలా వ్రాశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమందలి గోషెను ప్రదేశములో నివసించిరి. అందులో వారు ఆస్తి సంపాదించుకొని సంతానాభివృద్ధి పొంది మిగుల విస్తరించిరి (ఆది. 47:27).

ఆరంభములో పితరుల మధ్య జరిగిన వైరస్యము, యోసేపు యొక్క బెదిరించు పరిపాలన ఎదుగుట, సహోదరులు సమాధానపడుట మరియు తిరిగి కలుసుకొనుట, మరియు ఐగుప్తులో యోసేపు యొక్క దయగల పరిపాలన తరువాత, యోసేపు మరియు అతని సహోదరులను గూర్చి మోషే ఇచ్చిన నివేదికలోని చివరి దశలోనికి మనము చేరుకుంటాము. ఆది. 47:28-50:26లో, యోసేపు కుటుంబము యోసేపు పరిపాలనలో పితరుల మధ్య సామరస్యమును అనుభవించింది.

## పితరుల మధ్య సామరస్యము (ఆది. 47:28–50:26)

చివరి దశ పితరుల మధ్య వైరస్యమునకు కారణమైన ఆరంభ సమస్యను పరిష్కరిస్తుంది. యోసేపు కుటుంబములోని సామరస్యము మీద దృష్టిపెట్టుట ద్వారా, మోషే యొక్క మొదటి శ్రోతలకు ప్రాముఖ్యమైన ఇశ్రాయేలు యొక్క ఆశీర్వాదములను అది స్థాపిస్తుంది.

పితరుల మధ్య సామరస్యమును గూర్చి మాట్లాడు అధ్యాయములు రెండు ప్రధానమైన భాగములుగా విభజించబడ్డాయి. మొదటిగా, ఆది. 47:28-50:14లో, యాకోబు తన చివరి దినములలో స్థాపించిన స్థిరమైన కుటుంబ సంబంధమైన ఏర్పాట్ల మీద మోషే దృష్టిపెట్టాడు. తరువాత, ఆది. 50:15-26లో, యోసేపు చేసిన స్థిరమైన కుటుంబ సంబంధమైన ఏర్పాట్లను మనము చూస్తాము. యాకోబు చేసిన కుటుంబ సంబంధమైన ఏర్పాట్లను మొదట చూద్దాము.

### యాకోబు చేసిన కుటుంబ సంబంధమైన ఏర్పాట్లు (ఆది. 47:28-50:14)

ఈ భాగము యాకోబు మరణమునకు సమీపించుచున్న సమయముతో ఆరంభమవుతుంది. 47:28-31లో, తనను కనానులో పాతిపెట్టవలెనని యాకోబు యోసేపు దగ్గర ప్రమాణము చేయించుకున్నాడని మోషే వివరించాడు. తరువాత, 48:1-49:28లో, యాకోబు ఆశీర్వాదములకు సంబంధించిన రెండు వేర్వేరు సభలను గూర్చి మనము చదువుతాము.

48:1-22లోని మొదటి సభలో, యాకోబు యోసేపును మరియు అతని కుమారులైన ఎఫ్రాయిము, మనష్షేలను రహస్యముగా ఆశీర్వదిస్తాడు. ఇక్కడ యోసేపు సాధారణంగా జ్యేష్ఠ కుమారునికి ఇవ్వబడు రెండింతల స్వాస్థ్యమును పొందుకున్నాడు, ఎందుకంటే ఎఫ్రాయిము, మనష్షేలతో వారి తండ్రి సహోదరులతో సమానముగా వ్యవహరిస్తానని యాకోబు నిర్ధారించాడు. కాని అనుకోని విధముగా, యాకోబు యోసేపు మొదటి కుమారుడైన మనష్షే కంటే ఎక్కువ ప్రాముఖ్యతను ఎఫ్రాయిముకు ఇచ్చాడు.

తరువాత 49:1-28లో, యోసేపును మరియు అతని కుమారులను రహస్యముగా ఆశీర్వదించిన తరువాత, యాకోబు కుమారులందరు అతని యొక్క చివరి దీవెనలను పొందుతారు. యాకోబు తన కుమారులందరినీ ఒక చోట చేర్చాడు, మరియు వారు జీవించిన విధానమునకు అనుగుణంగా పితరుడు ఒక్కొక్కరిని ఆశీర్వదించాడు. యాకోబు యొక్క చివరి ఆశీర్వాదములుగా, ఈ ఏర్పాట్లు రానున్న అనేక తరముల పాటు నిలిచియుండవలసియుండెను.

ఈ భాగము 49:29-50:14లో, యాకోబు మరణము మరియు సమాధిని గూర్చిన వివరణతో ముగుస్తుంది. ఈ వచనములలో, యోసేపు కనానులో పాతిపెట్టబడాలను తన తండ్రి కలిగియుండిన కోరికను నెరవేర్చాడు. తరువాత అతడు ఐగుప్తుకు తిరిగివచ్చాడు.

యోసేపు పరిపాలనలో పితరుల మధ్య ఉండిన సామరస్యములో యాకోబు చేసిన కుటుంబ సంబంధమైన ఏర్పాటును గూర్చిన భాగము మాత్రమే లేదు; దానిలో ఆది. 50:15-26లో ఉన్న యోసేపు చేసిన కుటుంబ ఏర్పాట్లు కూడా ఉన్నాయి.

## యోసేపు చేసిన కుటుంబ సంబంధమైన ఏర్పాట్లు (ఆది. 50:15-26)

ఈ క్లుప్త భాగము రెండు చిన్న నివేదికలుగా విభాగించబడింది. 50:15-21లో, తాను తన సహోదరులకు దయను చూపుతానని యోసేపు వారికి నిశ్చయతనిచ్చాడు. తమను క్షమించమని యోసేపు సహోదరులు అతనిని వేడుకొనగా, యోసేపు వారిని కృపతో క్షమించాడు.

> యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతములో మనము క్షమాపణ యొక్క శక్తిని, మనకు పరిస్థితిలు చాలా కష్టముగా ఉండి, ఇతరులు అట్టి కఠిన పరిస్థితులను ఎదుర్కొనకపోవుటను మనము చూసినప్పుడు కూడా దేవుడు మన కొరకు కలిగియున్న మంచి ఉద్దేశ్యములను నమ్ము శక్తిని మనము చూస్తాము. “వారు నాకు ఈ పరిస్థితిని కొనితెచ్చారు” అని కూడా మనము చెప్పవచ్చు. కాని తనను బానిసత్వములోనికి అమ్మివేసిన విషయములో యోసేపు తన సహోదరులకు స్పందించిన విధానము, అతడు దేవుని పట్ల చూపు నమ్మకముగాను మరియు విధేయతగాను, దేవుడు అతని కొరకు కలిగియుండిన విశేషమైన మరియు ప్రాముఖ్యమైన ఉద్దేశ్యము యొక్క నెరవేర్పుగాను ఉన్నదని మనము కనుగొంటాము.
>
> రెవ. డా. మైఖేల్ వాకర్

ఆది. 50:19-21లో యోసేపు తన సహోదరులతో ఇలా అన్నాడు:

> యోసేపు-భయపడకుడి. నేను దేవుని స్థానమందున్నానా? మీరు నాకు కీడుచేయనుద్దేశించితిరిగాని నేటిదినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రదికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను. కాబట్టి, భయపడకుడి, నేను మిమ్మును మీ పిల్లలను పోషించెదను (ఆది. 50:19-21).

యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతము తన సహోదరుల వద్ద యోసేపు చేయించుకున్న ప్రమాణముతో ముగుస్తుంది. ఆది. 50:25ను వినండి:

> మరియు యోసేపు-దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును; అప్పుడు మీరు నా యెముకలను ఇక్కడనుండి తీసికొనిపోవలెనని చెప్పి ఇశ్రాయేలు కుమారులచేత ప్రమాణము చేయించుకొనెను (ఆది. 50:25).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆదికాండములోని ఈ నివేదికలో, ఈ ప్రమాణము యోసేపు మరణించుటకు ముందు తన సహోదరులతో చేసిన చివరి సంభాషణ అయ్యున్నది. ఇశ్రాయేలును దేవుడు విమోచించినప్పుడు అతని ఎముకలను వాగ్దాన దేశములో పాతిపెట్టుటకు తమతో కూడా తీసుకొని వెళ్లుట ద్వారా యోసేపును గౌరవిస్తామని యోసేపు సహోదరులు తమ వారసుల తరుపున వాగ్దానము చేశారు.

> యోసేపు పలికిన చివరి మాటలను వినండి: "దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును; అప్పుడు మీరు నా యెముకలను ఇక్కడనుండి తీసికొని పోవలెనని" తన సహోదరులతో మరియు తన కుటుంబముతో అతడు మాట్లాడాడు. ఐగుప్తును పాలించిన నాయకుడు కాబట్టి, యోసేపు మరణించిన తరువాత అతనికి సుగంధ ద్రవ్యములు పూసి, అతనిని రాతి సమాధిలో ఉంచియుంటారు... ఆ రాతి సమాధిని చూసిన ప్రతిసారి వారు యోసేపు చేసిన వాగ్దానమును మరియు అతనిని వాగ్దాన దేశములోనికి తీసుకొని వెళ్తామని పితరులు యోసేపుకు చేసిన వాగ్దానమును జ్ఞాపకము చేసుకొనియుంటారు. "నా యెముకలను ఇక్కడ నుండి తీసుకొని వెళ్లండి; వాటిని మీతో కూడా వాగ్దాన దేశములో ఉంచండి" అని యోసేపు చెప్పియుంటాడు. ఇది అతడు దేవుని వాగ్దానమును జ్ఞాపకము చేసుకొనుటలో భాగమైయున్నది... కాబట్టి, యూదులు ఐగుప్తును విడచినప్పుడు, మోషే తనతో కూడా యోసేపు యెముకలను తీసుకొని వెళ్లాడు. తరువాత, ఆ నలుబది సంవత్సరములలో అది వాగ్దాన దేశములో ఉండునట్లు దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు ఇచ్చిన గొప్ప వాగ్దానమునకు ఒక చిత్రముగాను, ఒక దృశ్య సహాయముగాను ఉండినది. తరువాత వారు యెముకలను చివరికి షెకెములో పాతిపెట్టారు, మరియు దీని వెనుక ఉన్న నియమము చాలా సులభమైనదని నా ఆలోచన: జీవితములో మిగిలిన వాటన్నిటికంటే దేవుని వాగ్దానములు వాస్తవములైయున్నవి. దేవుడు తన వాగ్దానములను నెరవేర్చుతాడు.
>
> — డా. ల్యారీ జే. వాటర్స్

యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన ఈ పాఠంలో ఇప్పటివరకు, మోషే ఇచ్చిన కథనములోని నిర్మాణమును మరియు విషయములను మనము చూశాము. ఇప్పుడు మన పాఠంలోని రెండవ ప్రధాన భాగమైన, ఈ అధ్యాయములలోని ముఖ్య అంశములను మనము చూడబోతున్నాము.

## ముఖ్య అంశములు

యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతము ఆదికాండములోని వాస్తవిక శ్రోతల కొరకు మనము ఇక్కడ ప్రస్తావించగలిగినవాటికంటే అనేక అంతర్భావములను కలిగియుండినది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆధునిక అనువర్తనము విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. అయినను, ఈ అధ్యాయములను వాస్తవిక శ్రోతల యొక్క నేపథ్యములో మనము పరిశీలన చేసినట్లయితే, కొన్ని అంశములు ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. ఈ ముఖ్య అంశములు యోసేపు వృత్తాంతము వాస్తవిక శ్రోతల మీద ప్రభావము చూపుటకు రూపొందించబడిన మార్గములన్నిటిని ప్రస్తావించవు. మరియు మనము వాటిని నేడు అనువర్తించవలసిన మార్గములన్నిటిని కూడా ఈ ముఖ్య అంశములు తెలియజేయవు. అయితే ఈ ముఖ్య అంశములు ఆదికాండములోని ఈ భాగములోని కొన్ని ప్రాముఖ్యమైన లక్షణముల పట్ల ఒక ధోరణిని మనకు కలుగజేస్తాయి.

ఈ అధ్యాయములలోని ముఖ్య అంశములను మనము రెండు విధములుగా పరిశీలన చేద్దాము. మొదటిగా, యోసేపు వృత్తాంతములోను మరియు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల నివేదికలలోను ప్రత్యక్షమయ్యే కొన్ని పంచబడిన ఉద్ఘాటనలను ఎలా చూడాలో వ్యాఖ్యానిద్దాము. రెండవదిగా, యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతములో నొక్కి చెప్పబడిన రెండు విశేషమైన ఉద్ఘాటనలను జాగ్రత్తగా పరిశీలన చేద్దాము. మొదటిగా అనేక పంచబడిన ఉద్ఘాటనలను చూద్దాము.

## పంచబడిన ఉద్ఘాటనలు

ఆదికాండమునకు సంబంధించిన ఇతర పాఠములలో మనము చూసినట్లు, అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుల జీవితములకు సంబంధించిన కథనములలో నాలుగు ప్రధానమైన అంశములు ప్రత్యక్షమవుతాయి. ఈ అంశములు యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతములో కూడా ప్రత్యక్షమవుతాయి: ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృప, ఇశ్రాయేలు దేవునికి చూపవలసియుండిన స్వామిభక్తి, ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ఆశీర్వాదములు మరియు ఇశ్రాయేలు ద్వారా దేవుడు ఇతరులకిచ్చిన ఆశీర్వాదముల మీద ఉద్ఘాటన. బైబిలులోని ఈ భాగములో ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృప అను అంశమును ఎలా చూడాలో ఒక నిమిషం పరిశీలన చేద్దాము.

### ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృప

దైవిక కృప, కనికరము మరియు దయ అను మాటల కొరకు లేఖనము కొన్ని విశేషమైన పదములను ఉపయోగిస్తుంది, కాని యోసేపు వృత్తాంతములో మాత్రం ఈ పదములను చాలా అరుదుగా చూస్తాము. అయినప్పటికీ, దేవుని కృప అను *అంశమును* ఈ అధ్యాయములన్నిటిలో మనము చూస్తాము. యోసేపు దినమునకు సంబంధించిన “ఆ లోకము”లో, దేవుడు యోసేపుకు మరియు అతని కుటుంబమునకు తన మునుపటి కృపను గూర్చి, అనగా వారి కాలమునకు ముందు ఆయన చూపిన కృపను గూర్చి అప్పుడప్పుడు జ్ఞాపకము చేశాడు. యోసేపుకు మరియు అతని కుటుంబమునకు కూడా దేవుడు ప్రతి మలుపులోను కొనసాగు కృపను కనుపరచాడు. మరియు భవిష్యత్ సన్నివేశములను గూర్చి దేవుడు సూచించినప్పుడు, యాకోబు మరియు అతని కుటుంబము భవిష్యత్ కృపను, ముఖ్యముగా వాగ్దాన భూమికి తిరిగివెళ్లు కృపను ఒక దినమున ఏ విధంగా పొందుకుంటారో ఆయన తరచుగా తెలియజేశాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కాని ఈ మూడు రకముల కృప యోసేపు వృత్తాంతమును మాత్రమే రూపించలేదు. దేవుడు "వారి లోకము"లో తమపై అనేక విధాలుగా చూపిన కృపను గూర్చి వాస్తవిక శ్రోతలు ఆలోచన చేయునట్లు యోసేపు లోకములో దేవుడు చూపిన కృపను గూర్చి మోషే వ్రాశాడు.

ఇంచుమించు ఇదే విధముగా, క్రీస్తు అనుచరులముగా, యోసేపుకు మరియు అతని కుటుంబమునకు దేవుడు చూపిన కృపను మనము కూడా అనువర్తించుకోవచ్చు. దీనిని చేయుటకు అనేక మార్గములు ఉన్నాయి, కాని క్రీస్తు రాజ్యము యొక్క మూడు దశల దృష్ట్యా వీటిని గూర్చి ఆలోచన చేయుట ఉపయోగకరముగా ఉంటుంది. మన క్రొత్త నిబంధన దృష్టికోణములో నుండి, యోసేపు మరియు అతని సహోదరులకు దేవుడు చూపిన మునుపటి కృప క్రీస్తు యొక్క మొదటి రాకడలో, అనగా ఆయన రాజ్యము యొక్క ఆవిష్కృతములో కనుపరచబడిన విధముగా మనకు అనువర్తించబడుతుంది. యోసేపును గూర్చిన వృత్తాంతములో దేవుని కొనసాగు కృపను మనము చూసిన ప్రతిసారి, క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపులో మన అనుదిన జీవితములలో ఆయన చూపు కొనసాగు కృప మనకు జ్ఞాపకము చేయబడుతుంది. యోసేపు మరియు అతని కుటుంబము దేవుని యొక్క భవిష్యత్ కృపను ఆశించిన విధముగానే, క్రీస్తు రాజ్య నెరవేర్పులో క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలో దేవుని కృపలను మనము నిరీక్షించవచ్చు.

ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృపకు సంబంధించిన పంచబడిన ఉద్ఘాటనతో పాటుగా, ఇశ్రాయేలు దేవునికి చూపవలసియుండిన స్వామిభక్తిని కూడా మనము చూద్దాము.

## ఇశ్రాయేలు దేవునికి చూపవలసియుండిన స్వామిభక్తి

యోసేపు మరియు అతని సహోదరుల లోకమును గూర్చి మోషే ఇచ్చిన కథనములో అత్యంత అసామాన్యమైన లక్షణము ఏమిటంటే, దీనిలో మోషే ఒక్కసారి కూడా దేవుని యొద్ద నుండి వచ్చిన మౌఖిక హెచ్చరికలనుగాని లేక ఆజ్ఞలనుగాని వ్యక్తపరచలేదు. బదులుగా, ఇశ్రాయేలీయులు వారి లోకములో పొందుకొనిన ధర్మశాస్త్రము వెలుగులో ఆ లోకములో యోసేపు దేవుని పట్ల కలిగియుండిన స్వామిభక్తిని విశ్లేషించాలని మోషే ఆశించాడు.

అవును, దేవుని ధర్మశాస్త్రమునకు నమ్మకత్వమును చూపుట ద్వార పితరులు రక్షణను పొందలేదని మోషేకు తెలుసు. అది అసాధ్యమైయుండినది. కాని వృత్తాంతములోని ప్రతి అడుగులో వారు చూపిన విధేయత మరియు అవిధేయత వారి హృదయముల యొక్క నిజమైన పరిస్థితిని వ్యక్తపరిచాయి. మరియు యోసేపు వృత్తాంతము వెలుగులో తమ హృదయములను పరీక్షించుకోమని మోషే తన శ్రోతలకు పిలుపునిచ్చాడు.

ఉదాహరణకు, ప్రతికూలముగా, యోసేపును చంపాలని సహోదరులు చేసుకున్న నిర్ణయమునకు దేవుడు అసమ్మతి చూపిన విషయమును ప్రస్తావించవలసిన అవసరత మోషేకు రాలేదు. నరహత్యకు విరోధముగా నిర్గమ. 20:13లో ఉన్న ఆరవ ఆజ్ఞ అతని శ్రోతలకు అప్పటికే తెలుసు. యోసేపును బానిసగా అమ్మివేయుట ద్వితీ. 24:7లో ఉన్న నియమములను ఉల్లంఘిస్తుంది. యాకోబును మోసము చేసినప్పుడు సహోదరులు తల్లిదండ్రులను సన్మానించమని నిర్గమ. 20:12లో ఇవ్వబడిన ఆజ్ఞను ఉల్లంఘించారు. తామారు ఒక వేశ్య అని అనుకొని, యూదా తామారుతో శయనించినప్పుడు, నిర్గమ.

20:14లో వ్యభిచారమునకు విరోధముగా ఇవ్వబడిన నియమమును మరియు లేవీ. 19:29లో ఉన్న ఇతర నియమాలను ఉల్లంఘించాడు.

అయితే మరింత భావార్థకముగా, యోసేపు మరియు అతని సహోదరులు దేవునికి స్వామిభక్తిని చూపిన సందర్భములను గుర్తించుటకు మోషే దేవుని ధర్మశాస్త్రమును గూర్చి తన శ్రోతలు కలిగియుండిన జ్ఞానము మీద ఆధారపడ్డాడు. ఉదాహరణకు, పోతీఫరు భార్య అతనిని వంచించినప్పుడు ఆమెకు ఎదురించుట ద్వారా యోసేపు లైంగిక నైతికతను కనుపరచినప్పుడు అతడు నిర్గమ. 20:14 మరియు 17లో ఉన్న ఏడవ మరియు పదియవ ఆజ్ఞను పాటించాడు. తరువాత, ఆది. 46:29-34 వంటి వాక్యభాగములలో, నిర్గమ. 20:12లో ఉన్న ఐదవ ఆజ్ఞ ఆధారంగా యోసేపు మరియు అతని సహోదరులు తమ తండ్రిని సన్మానించారు. యోసేపు ఎదుట సహోదరులు చూపిన పశ్చాత్తాపము మరియు వినయము లేవీ. 5:5లో ఉన్న వాక్యభాగము వంటివాటిని ప్రతిబింబించింది. తన అన్నల పట్ల యోసేపు చూపిన దయ మరియు కనికరము లేవీ. 19:18 వంటి వాక్యభాగములను ప్రతిబింబించినది. కాబట్టి, ఆ లోకములో స్వామిభక్తిని మరియు స్వామిద్రోహమును మోషే వర్ణించుచుండగా, వారి లోకములో వాస్తవిక ఇశ్రాయేలీయ శ్రోతలు చూపిన స్వామిభక్తి మరియు స్వామిద్రోహము వైపుకు దృష్టిని ఆకర్షించాడు అని మనము చూస్తాము.

ఆధునిక క్రైస్తవులముగా, యోసేపు వృత్తాంతములో దేవుని పట్ల చూపబడిన స్వామిభక్తి మరియు స్వామిద్రోహముతో కనీసం మూడు ప్రధానమైన మార్గములలో మనము వ్యవహరించాలి. మొదటిగా, రాజ్యము యొక్క ఆవిష్కృతములో యేసు దేవునికి చూపిన పరిపూర్ణమైన విధేయతతో ఈ ఉదాహరణలను మనము పోల్చి మరియు వ్యత్యాసపరచి చూడాలి. రెండవదిగా, యోసేపు వృత్తాంతములోని నైతిక నియమములను క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపులో మన అనుదిన జీవితములకు అనువర్తించుకొనుటకు మనము సిద్ధముగా ఉండాలి. మరియు చివరిగా, యోసేపు వృత్తాంతములో స్వామిభక్తి యొక్క అవసరత రాజ్య సంపూర్ణతలో క్రీస్తు తిరిగివచ్చినప్పుడు జరగబోవు విషయముల వైపుకు మన ఆసక్తిని ఆకర్షించు విధముగా ఉండాలి. ఆ సమయములో, క్రీస్తునందు విశ్వసించిన ప్రతి ఒక్కరు పూర్తిగా విమోచించబడి క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలో సంపూర్ణ విధేయతను చూపు దేవుని సేవకులవుతారు.

ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృప మీద పంచబడిన ఉద్ఘాటనను మరియు ఇశ్రాయేలు దేవునికి చూపిన స్వామిభక్తిని మనము చూశాము. యోసేపు వృత్తాంతము మరియు ఆదిమ పితరుల చరిత్ర పంచిన మూడవ ఉద్ఘాటన ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ఆశీర్వాదములైయున్నవి.

## ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ఆశీర్వాదములు

యోసేపు మరియు అతని సహోదరులకు సంబంధించిన "వారి లోకము" దృష్ట్యా, దేవుడు కొన్నిసార్లు పితరులు స్వామిద్రోహమును చూపినప్పటికీ ఆశీర్వాదములను కుమ్మరించాడు, మరికొన్నిసార్లు వారు చూపిన స్వామిభక్తికి ప్రతిఫలముగా ఆశీర్వాదములను ఇచ్చాడు. వారి లోకములో దేవుడు వారిని దీవించిన లెక్కలేనన్ని విధానములను — వారు స్వామిద్రోహము చూపినప్పుడు మరియు స్వామిభక్తికి ప్రతిఫలముగా కూడా — తన వాస్తవిక శ్రోతలకు తెలియజేయుటకు మోషే ఆ లోకములో ప్రజలను దేవుడు ఆశీర్వదించిన విధానమును రూపొందించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇంచుమించు ఇదే విధముగా, యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతములో దేవుడిచ్చిన ఆశీర్వాదములు నేటి లోకమునకు కూడా అనువర్తించబడతాయి. కొన్నిసార్లు మనము స్వామిద్రోహము చూపినప్పుడు కూడా ఇవి ఇవ్వబడతాయి, మరికొన్నిసార్లు మన స్వామిభక్తికి ఫలితముగా ఇవ్వబడతాయి. క్రీస్తు రాజ్యము యొక్క ఆవిష్కృతములో దేవుడు తన ప్రజల మీద కుమ్మరించిన ఆశీర్వాదములను గుర్తించుట ద్వారా యోసేపు వృత్తాంతమునకు మరియు మన జీవితములకు మధ్య సంబంధములను మనము కనుగొనగలము. ఇప్పుడు క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపులో ఆయన మనలను ఎలా ఆశీర్వదిస్తాడో కూడా మనము గుర్తిస్తాము. మరియు క్రీస్తు రాజ్యము యొక్క సంపూర్ణతలో దేవుడు మనలను ఎలా దీవిస్తాడో కూడా చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

ఇశ్రాయేలుకు దేవుడు చూపిన కృప యొక్క పంచబడిన ఉద్ఘాటన, ఇశ్రాయేలు దేవునికి చూపిన స్వామిభక్తి, మరియు ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ఆశీర్వాదములతో పాటుగా, ఇశ్రాయేలు ద్వారా ఇతరులకు కలుగు దేవుని ఆశీర్వాదములను కూడా యోసేపు వృత్తాంతము ఉద్ఘాటిస్తుంది.

## ఇశ్రాయేలు ద్వారా దేవుని ఆశీర్వాదములు

దేవుడు ఇశ్రాయేలును దీవించి, ఆయన రాజ్యమును మరియు ఆయన ఆశీర్వాదములను దేశములన్నిటికి వ్యాపింపజేయు బాధ్యతను అబ్రాహాముకు మరియు అతని వారసులకు అప్పగించాడని ఆదికాండము 12:3, 22:18, మరియు 26:4 వంటి వాక్యభాగములు సెలవిస్తాయి. ఈ అంశము యోసేపు నివసించిన ఆ లోకములో ఐగుప్తులో యోసేపు చేసిన పరిపాలన ద్వారా ఇతరులు ఆశీర్వదించబడుటలో ప్రాథమికముగా కనబడింది. ఉదాహరణకు, ఆది. 39:5లో యోసేపు పోతీఫరుకు ఆశీర్వాదముగా ఉన్నాడు. 39:22లో ఫరో చెరసాలలోని చెరసాల నాయకునికి అతడు ఆశీర్వాదముగా ఉన్నాడు. మరియు 41:25లో ఫరో కనిన కలను అనువదించుట ద్వారా యోసేపు ఫరోను దీవించాడు. అయితే అన్నిటికంటే పెద్ద ఆశీర్వాదము, యోసేపు అధికారములో ఉండి ఐగుప్తీయులను మరియు ఇతర దేశములను దీవించినప్పుడు జరిగింది. ఆది. 41:56-57 ఇలా నివేదిస్తుంది:

> **కరవు ఆ దేశమందంతటను ఉండెను గనుక యోసేపు కొట్లన్నియు విప్పించి ఐగుప్తీయులకు ధాన్యమమ్మకము చేసెను. ఐగుప్తు దేశమందు ఆ కరవు భారముగా ఉండెను; మరియు ఆ కరవు ప్రతి దేశమందు భారమైనందున సమస్త దేశస్థులు యోసేపునొద్ద ధాన్యము కొనుటకు ఐగుప్తునకు వచ్చిరి (ఆది. 41:56-57).**

ఇశ్రాయేలు ఇతరులకు ఇచ్చిన ఆశీర్వాదములు అను అంశమును మోషే వాస్తవిక శ్రోతలు నివసించిన "వారి లోకము"నకు అనువర్తించబడుటను చూచుట చాలా సులభము. మొదటిగా, యోసేపు వృత్తాంతమును వినుట ద్వారా, తమ పితరులు అప్పటికే ఇతరులను ఆశీర్వదించారు అని తెలుసుకొని ఇశ్రాయేలీయులు ప్రోత్సహించబడియుంటారు. అంతేగాక తమ దినములలో ఇతరులకు దేవుని ఆశీర్వాదములను అందించుటకు వారు పిలువబడ్డారు అని కూడా వారు గ్రహించియుంటారు. మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తమ వారసులు దేవుని ఆశీర్వాదములను లోకమంతటా వ్యాపింపజేయు భవిష్యత్ కాలములోనికి కూడా వారు చూసియుంటారు.

మీరు ఊహించు విధముగానే, ఈ అంశము నేడు మన లోకమునకు కూడా అనువర్తించబడుతుంది. తన రాజ్యము యొక్క ఆవిష్కృతములో క్రీస్తు లోకమునకు ఆశీర్వాదములను అనుగ్రహించాడు. తన రాజ్యము యొక్క కొనసాగింపులో సంఘము ద్వారా ఆయన లోకమును ఆశీర్వదించాడు. మరియు ఒక దినమున, నూతన సృష్టిలో ఆయన రాజ్యము యొక్క సంపూర్ణతలో లోకములోని ప్రతి జాతిని మరియు ప్రతి దేశమును ఆయన ఆశీర్వదిస్తాడు.

## విశేషమైన ఉద్ఘాటన

యోసేపు వృత్తాంతములోని ముఖ్య అంశములను మనము విశదీకరించుచుండగా, యాకోబు వృత్తాంతము మరియు ఆదికాండములోని ఇతర పితరుల యొక్క చరిత్రకు మధ్య ఉన్న పంచబడిన ఉద్ఘాటనలను కొన్నింటిని మనము ప్రస్తావించాము. ఇప్పుడు యోసేపు వృత్తాంతములో మాత్రమే కనిపించు రెండు విశేషమైన ఉద్ఘాటనల మీద మనము దృష్టిపెడదాము. ఈ పాఠములో ఇంతకు ముందు మనము ఇలా ప్రతిపాదించాము:

> ఇశ్రాయేలు గోత్రములు వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొని, దానిలో స్థిరపడుటకు సిద్ధపడుతుండగా వారు కలసి సామరస్యంతో ఎలా జీవించాలో యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతము వారికి బోధించింది.

మనము ఇంతకు ముందు చూసినట్లు, ఆదికాండములోని ఈ భాగములోని ఎక్కువ శాతము యోసేపు మరియు అతని సహోదరుల మధ్య ఏర్పడిన వైరస్యము మరియు సామరస్యమునకు సంబంధించినదైయున్నది. యోసేపు మరియు అతని సహోదరులు ఇశ్రాయేలు పన్నెండు గోత్రములకు పితరులుగా ఉన్నారు. కాబట్టి, ఈ సంకర్షణలు మోషే దినములలోని ఇశ్రాయేలు గోత్రముల మధ్య జరిగిన సంకర్షణలతో సూటైన సంబంధమును కలిగియున్నాయి. ఆది. 50:24-25లో యోసేపు పలికిన మాటలను వినండి, అక్కడ ఈ సంబంధములు స్పష్టముగా కనిపిస్తాయి:

> యోసేపు తన సహోదరులను చూచి నేను చనిపోవుచున్నాను; దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చి, యీ దేశములోనుండి తాను అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణము చేసియిచ్చిన దేశమునకు మిమ్మును తీసికొని పోవునని చెప్పెను మరియు యోసేపు దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును; అప్పుడు మీరు నా యెముకలను ఇక్కడనుండి తీసికొనిపోవలెనని చెప్పి ఇశ్రాయేలు కుమారులచేత ప్రమాణము చేయించుకొనెను (ఆది. 50:24-25).

ఈ వాక్య భాగము యోసేపు దినములలోని ఆ లోకమునకు మరియు మోషే యొక్క వాస్తవిక శ్రోతలు నివసించిన వారి లోకమునకు మధ్య కలిగించిన సంబంధమును అతిగా ఉద్ఘాటించుట సాధ్యముకాదు. ఆదికాండము యొక్క వాస్తవిక శ్రోతల జీవితాలలో జరుగు విషయముల కొరకు — వారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాగ్దాన దేశములోనికి ప్రవేశించుట — యోసేపు ఎంతో ఆశతో ఎదురుచూసినట్లు చెబుతూ మోషే యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతమును ముగించాడు.

యోసేపు పలికిన చివరి మాటలు మరియు వాస్తవిక శ్రోతల అనుభవాల మధ్య ఉన్న సంబంధము యొక్క అంతర్భావములను క్రోడీకరించుటకు అనేక మార్గములు ఉన్నాయి. అయితే మన ఉద్దేశ్యముల కొరకు, మనము కేవలం రెండు విశేషమైన ఉద్ఘాటనలను మాత్రమే చూద్దాము. మొదటిగా, మోషే దినములలోని ఇశ్రాయేలు గోత్రముల మధ్య జాతీయ ఐక్యతను వృద్ధి చేయుటకు యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతము ఏ విధంగా రూపొందించబడిందో మనము చూద్దాము. మరియు రెండవదిగా, ఇశ్రాయేలు గోత్రముల మధ్య దేవుడు నిర్ణయించిన జాతీయ భిన్నత్వమును అతని మాటలు ఏ విధంగా గుర్తించాయో కూడా మనము చూద్దాము. మొదటిగా జాతీయ ఐక్యత అను అంశమును చూద్దాము.

## జాతీయ ఐక్యత

జాతీయ ఐక్యత అను అంశము యొక్క ప్రాముఖ్యతను చూచుటకు, యోసేపు మరియు అతని కుటుంబ వృత్తాంతము ఆదికాండములో మరలా మరలా కనిపించు పద్ధతికి భిన్నముగా ఉంటుందని మనము గుర్తించాలి. ఈ పద్ధతిని మనము “విశేషమైన క్రమము” అని పిలువవచ్చు. విశేషమైన క్రమము అనగా దేవుని యొక్క విశేషమైన దయాకటాక్షము ఒక ముఖ్య పాత్ర లేక పితరుని ద్వారా కొంత కాలము పాటు కొనసాగుట అని అర్థము.

దీనిని గూర్చి ఈ విధంగా ఆలోచించండి: ఆది. 1:1-11:9లో ఉన్న ప్రాచీన చరిత్రలో, లోకమంతటిని నింపి దానిని లోపరచుకొనమని దేవుడు ఆదియందు ఆదామును మరియు అతని వారసులను ఆజ్ఞాపించాడు. వారు దేవుని మహిమగల రాజ్యమును భూమియందంతట వ్యాపింపజేయవలసియుండెను. అయితే పాపము పరిచయం అగుటతో, ఆ వాగ్దానము కయీనుకు గాక షేతుకు విశేషముగా ఇవ్వబడింది. దేవుడు తన నిబంధనను విశేషముగా నోవహుతో మాత్రమే చేసినంత వరకు దేవుని విశేషమైన దయా కటాక్షము షేతు వారసుల క్రమములో కొనసాగింది. నోవహుకు ముగ్గురు కుమారులు కలిగారు, వారు షేము, హాము, యాపెతు. అయితే దేవుని వాగ్దానములు విశేషముగా షేము వంశావళి ద్వారా ముందు తరములకు ఇవ్వబడినవి. ప్రాచీన చరిత్ర యొక్క ముగింపులో, షేము వారసుడైన అబ్రాహాము, దేవుని వాగ్దానములకు ఏకైక వారసుడైయ్యాడు.

ఆది. 11:10-37:1లో ఉన్న ఆదిమ పితరుల చరిత్ర ఈ విశేషమైన క్రమమును కొనసాగిస్తుంది. అబ్రాహాము వాగ్దానములు ఇష్మాయేలు మరియు అబ్రాహాము యొక్క ఇతర కుమారులకుగాక, ఇస్సాకుకు మాత్రమే ఇవ్వబడినవి. ఇస్సాకుకు దేవుడు ఇచ్చిన వాగ్దానములు ఏశావుకు గాక విశేషముగా యాకోబుకు మాత్రమే ఇవ్వబడినవి.

ఇప్పుడు, ఆదికాండము యొక్క మొదటి ముప్పై ఆరు అధ్యాయములలో ఈ విశేషమైన క్రమమును అనుసరించిన పద్ధతి ఎంత ప్రాముఖ్యమైనదిగా ఉన్నప్పటికీ, యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతముతో ఇది ఒక్కసారిగా ముగింపుకు వస్తుంది. ఆదికాండములోని ఈ భాగములో, మోషే “సంఘటిత క్రమమును” ఉద్ఘాటించాడు. దేవుని యొక్క విశేషమైన దయా కటాక్షము ఒకరికి మాత్రమే గాక యాకోబు యొక్క పన్నెండు కుమారులందరికీ ఇవ్వబడినది అని అతడు నమ్మాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యాకోబు మరణించినప్పుడు, అతని పన్నెండు మంది కుమారులు మరియు వారి వారసులైన, ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములు వాగ్దాన దేశములోని యాకోబు స్వాస్థ్యమును కలిసి పంచుకున్నారు. మరియు అతని కుమారులందరి మధ్య యాకోబు స్వాస్థ్యము యొక్క ఈ సంఘటిత విభజన మోషే యొక్క ఇశ్రాయేలీయ శ్రోతల మధ్య జాతీయ ఐక్యతను కలిగించింది.

> యాకోబు వృత్తాంతమును, తరువాత యోసేపు మరియు అతని సహోదరుడైన యూదా వృత్తాంతమును మనము చదువునప్పుడు, ఈ కుటుంబములో ఎంతో అలజడి ఉన్నదని, ఎంతో సంఘర్షణ, ఈర్ష్య, కలహము ఉన్నదని మనము గ్రహిస్తాము మరియు తన నిబంధనా సమాజము ఈ విధంగా జీవించాలని దేవుడు కోరలేదు. కాబట్టి ఈ వృత్తాంతము ఒక మార్పుగా ఉన్నదని నేను భావిస్తాను, ఎందుకంటే యోసేపు మరియు యూదాలు ఇక సంఘర్షించక ఐక్యమైనప్పుడు దేవుడు నిబంధన సమాజములో ఐక్యతను తెచ్చుటకు కార్యము జరిగించాడు. తరువాత వచ్చిన ప్రజల కొరకు ఇది మంచి ఉదాహరణగా ఉన్నది. యోసేపు మరియు యూదా ఇశ్రాయేలులో రెండు ప్రధానమైన గోత్రములుగా ఉన్నారు. నిబంధన సమాజములో దేవుడు చూడగోరిన మరియు చేయుటకు ప్రయత్నించిన ఐక్యతకు ఇది ఒక మంచి ఉదాహరణ అయ్యింది.
>
> — డా. రాబర్ట్ బి. చిషోం, జూ.

మనము ఇంతకు ముందు చూసినట్లు, యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతము సహోదరులు ఒకరికి విరోధముగా మరొకరు చేసిన పాపము వలన కలిగిన వైరస్యముతో ఆరంభమైయ్యింది. కాని అది సహోదరుల మధ్య సామరస్యముతో ముగిసింది. ఈ విధముగా, దేవుడు ఇశ్రాయేలు గోత్రములను జాతీయ ఐక్యత కొరకు పిలిచాడని అతనిని అనుసరించుచున్న వారందరికీ మోషే యొక్క కథనము స్పష్టము చేసింది. యోసేపు వృత్తాంతము ఉదాహరించినట్లు, దేవుడు అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులకు వాగ్దానము చేసిన వాగ్దాన భూమిలోని స్వాస్థ్యమును ఇశ్రాయేలీయులందరు పంచుకున్నారు.

కాబట్టి, ఇతర చోట్ల మోషే గోత్రముల మధ్య ఐక్యతను గూర్చి మాట్లాడిన విషయము మనకు ఆశ్చర్యమును కలిగించకూడదు. ఉదాహరణకు, నిర్గమ. 19:8లో, సీనాయి పర్వతము యొద్ద దేవునితో నిబంధన చేయుటకు ఇశ్రాయేలీయులందరు ఏకగ్రీవముగా ఒప్పుకున్నారని అతడు ఉద్ఘాటించాడు. సంఖ్యాకాండము 32 మరియు యెహోషువ 1:12-18లో, గోత్రములు ఒకరి నుండి మరొకరు విడిపోవుటకు ముందు కనాను దేశములో కలిసి పోరాడాలని మోషే మరియు యెహోషువలు నొక్కి చెప్పారు. ద్వితీ. 29:2లో నిబంధనను నూతనపరచుటకు మోషే గోత్రములన్నిటిని సమకూర్చాడు.

అంతేగాక, పాత నిబంధనలోని తరువాత ప్రవక్తలు కూడా ఇశ్రాయేలు యొక్క జాతీయ ఐక్యతను ఉద్ఘాటించుట కొనసాగించారు. దావీదు సొలొమోనులు విఫలమైనప్పటికి కూడా, ఐక్య రాజ్యముల కాలము ఇశ్రాయేలు చరిత్రలో బంగారు యుగముగా పరిగణించబడుతుంది. ఉత్తర మరియు దక్షిణ రాజ్యములుగా దేశము యొక్క విభజన తన ప్రజల కొరకు దేవుడు కలిగియుండిన ఉద్దేశ్యములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అందుకోలేకపోయింది. తరువాత, చెర తరువాత ఇశ్రాయేలు గోత్రములు తిరిగి కలుసుకుంటాయని ఇశ్రాయేలులోని ప్రవక్తలు వాగ్దానము చేశారు. చెర తరువాత ప్రతి గోత్రము యొక్క ప్రతినిధులు వాగ్దాన దేశములో స్థిరపడాలని దినవృత్తాంతములు వంటి గ్రంథములు సూచిస్తాయి.

యోసేపు మరియు అతని సహోదరుల లోకములో పన్నెండు గోత్రముల పితరుల మధ్య ఉండిన ఐక్యతను మోషే ఉద్ఘాటించుట వారి లోకములో ఇశ్రాయేలు గోత్రముల మధ్య జాతీయ ఐక్యతను పురికొల్పింది. యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతము ఆధునిక లోకమునకు అనువర్తించబడగల ప్రధానమైన మార్గములలో ఒకదానిని కూడా ఈ ఉద్ఘాటన ఎత్తిచూపుతుంది. ఇశ్రాయేలు గోత్రములు ఒకే స్వాస్థ్యములో పాలుపొందినట్లే, లోకములో ప్రతి చోట ఉన్న క్రీస్తు అనుచరులు అందరు నేడు క్రీస్తులో ఒకే స్వాస్థ్యమును పంచుకొనుచున్నారు. ఆయన రాజ్య ఆవిష్కృతములో యేసు ఈ ఐక్యతను స్థాపించాడు. క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపు అంతటిలో మనము ఈ ఐక్యతను సాధించుటకు కృషి చెయ్యాలి. మరియు ఒక దినమున క్రీస్తు రాజ్యము యొక్క సంపూర్ణతలో దేవుని ప్రజల మధ్య ఉన్న పరిపూర్ణ ఐక్యత మరియు సామరస్యమును మనము అనుభవిస్తాము. ఎఫెసీ 4:1-6లో పౌలు చెప్పిన మాటలను వినండి:

> మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధగలవారై [యుండుడి]... శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు (ఎఫెసీ. 4:1-6).

ఈ వాక్యభాగము యొక్క తర్కమును గమనించండి. “ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధగలవారైయుండుడి” అని పౌలు క్రీస్తు అనుచరులను పిలుచుచున్నాడు. ఇశ్రాయేలు గోత్రముల మధ్య పంచబడిన స్వాస్థ్యము వలె, మనలో కూడా సమానమైనవి చాలా ఉన్నాయి: ఒకే శరీరము, ఒకే పరిశుద్ధాత్మ, ఒకే నిరీక్షణ, ఒకే ప్రభువు, ఒకే విశ్వాసము, ఒకే బాప్తిస్మము మరియు ఒకే దేవుడు మరియు త్రండి.

యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతము నేడు మన మధ్య కలుగు వైరస్యమును గూర్చి ఆలోచన చేయుటకు నేటి క్రీస్తు అనుచరులకు అనేక అవకాశములను కలిగిస్తుంది. మరియు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేవుని ప్రజల మధ్య ఐక్యత కొరకు మనము ప్రయాసపడుచుండగా మనకు గొప్ప ఆచరణాత్మక నడిపింపును అది అందిస్తుంది.

> యోసేపు క్షమాగుణముతో నిండియుండిన వ్యక్తి కాబట్టి యోసేపు వృత్తాంతము ఇశ్రాయేలీయుల మధ్య జాతీయ ఐక్యతను పెంపొందింపజేసింది. మరియు ఇశ్రాయేలీయులకు మాత్రమేగాక, క్రైస్తవులముగా మనకు, మన కుటుంబములకు మరియు ఈ లోకములో మనము జీవించు జీవితము కొరకు క్షేమాగుణము మాత్రమే ప్రజలను ఐక్యపరచు లక్షణముగా ఉన్నది. యోసేపుతో అతని సహోదరులు దుర్వ్యవహారం చేశారు, కాని వారు ఆపదలో ఉన్నప్పుడు అతడు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **వారిని రక్షించాడు... మరియు యోసేపు వృత్తాంతమును మరియు అతడు క్షమించిన విధానమును మనము చూసినప్పుడు, అతడు చాలా పెద్ద విషయమును క్షమించాడు. వారు అతనిని చంపాలనుకున్నారు. అతడు సజీవుడుగా ఉండడం వారికి ఇష్టము లేదు. వారు అతనిని మరొకసారి కలవకూడదనుకున్నారు. కాని యోసేపు వారికి హానిచేయగోరలేదు. అలా చేయుటకు అతని యొద్ద అధికారము ఉంది, అతని యొద్ద శక్తి ఉంది, కాని అతడు దైవికమైన వ్యక్తిగా వారి కంటే విశ్వాసములో పరిపక్వత చెందినవాడిగా ఉన్నాడు. మరియు అది ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రముల మధ్య అనుకరింపబడగలదు, అది మన మధ్య, మన కుటుంబాలలో, మన సంఘములలో మరియు మన సమాజములో కూడా అనుకరింపబడగలదు.**
>
> రెవ. డా. సైప్రియాన్ కే. గుచైండ

ఇప్పుడు, మోషే యొక్క విశేషమైన ఉద్ఘాటన ఇశ్రాయేలు యొక్క జాతీయ ఐక్యతను బలపరచింది అని గ్రహించుట ఎంత విలువైనదో, మోషే దీనిని ఎందుకు చేశాడో గ్రహించుట కూడా అంతే ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. క్లుప్తంగా, దేవుడు తన ప్రజల కొరకు జాతీయ భిన్నత్వమును కూడా నిర్ణయించాడు కాబట్టి మోషే ఐక్యత యొక్క అవసరతను ఉద్ఘాటించాడు.

## జాతీయ భిన్నత్వము

సులువైన మాటలలో, గోత్రముల పితరులు అందరు యాకోబు వారసులైయున్నారు, అంటే వారందరితో ఒకే విధంగా వ్యవహరించబడింది అని దీని అర్థము కాదు. భిన్నముగా, దేవుడు ఇశ్రాయేలు గోత్రములకు విభిన్నమైన ధన్యతలను మరియు బాధ్యతలను ఇచ్చాడని మిగిలిన పాత నిబంధన అంతా స్పష్టము చేస్తుంది. మరియు ఒక ప్రాథమిక కారణము కొరకు మోషే ఇశ్రాయేలు గోత్రముల మధ్య సామరస్యమును ఉద్ఘాటించాడు: దేవుడు *స్వయంగా* వారి గోత్ర ధన్యతలు మరియు బాధ్యతల మధ్య భిన్నత్వములను నిర్ణయించాడని ఇశ్రాయేలీయులు గ్రహించినప్పుడు మాత్రమే ఇశ్రాయేలు యొక్క ఐక్యత కొనసాగించబడుతుంది.

ఐక్యత అను అంశము వలెనె, భిన్నత్వము అను అంశము కూడా యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతములోని ప్రతి అడుగులో స్పష్టముగా కనిపిస్తుంది. కాని ఆది. 47:28-49:33లో ఇది మరింత విశేషముగా కనబడుతుంది. ఈ అధ్యాయములలో, యాకోబు తన స్వాస్థ్యమును తన పన్నెండుమంది కుమారులకు పంచిఇచ్చాడు, కాని వారి మధ్య మరియు వారి వారసుల మధ్య ఒక నిలిచియుండు భిన్నత్వమును కూడా అతడు స్థాపించాడు.

ఈ అధ్యాయములలో, యాకోబు కుమారులందరి మధ్య తేడాలను చూపుట ద్వారా ఇశ్రాయేలు యొక్క జాతీయ భిన్నత్వమును మోషే తెలియపరచాడు. అయితే, మన ఉద్దేశ్యముల కొరకు, మనము కేవలం రెంటిని మాత్రమే చూద్దాము: యూదా మరియు అతని వారసులు, మరియు అవును, యోసేపు మరియు అతని వారసులు. యూదాకు మరియు అతని వారసులకు ఇవ్వబడిన గౌరవమును మొదట చూద్దాము.

యూదా మరియు అతని వారసులు. యూదా మరియు అతని గోత్రమునకు దేవుడిచ్చిన ప్రాముఖ్యతను నిర్ధారించుటకు ఈ అధ్యాయములలో మోషే అనేకసార్లు పితరుడైన యూదాను కేంద్ర స్థానములోనికి నెడతాడు. సహోదరులు యోసేపును చంపుటకు ప్రయత్నించినప్పుడు ఆది. 37:12-36లో యూదా మొదటిసారి ప్రత్యక్షమవుతాడు. 26-27 వచనములలో యూదా తన సహోదరులందరి కంటే భిన్నముగా నిలబడి యోసేపు కొరకు విజయవంతముగా విజ్ఞాపన చేస్తాడు. 27వ వచనములో “[యోసేపు] మన సహోదరుడు, మన రక్త సంబంధిగదా?” అని జ్ఞాపకము చేయుట ద్వారా సహోదరుల మధ్య ఉండవలసిన సామరస్యమును యూదా ఉద్ఘాటించాడు. అతని సహోదరులు అతడు చెప్పిన ప్రణాళికకు ఒప్పుకున్నప్పుడు యూదా యొక్క నాయకత్వము గుర్తించబడింది.

కనానులో యూదా చేసిన పాపమును గూర్చిన వృత్తాంతమును మోషే వ్రాసినప్పుడు 38:1-30లో యూదా మరొకసారి ప్రత్యక్షమవుతాడు. ఈ ఉపాఖ్యానము పోతీఫరు గృహములో యోసేపు చూపిన నిజాయితీకి వ్యత్యాసముగా యూదా యొక్క అనైతికతను చూపుతుంది. కాని, 38:26లో, “[తామారు] నా కంటే నీతిమంతురాలు” అని యూదా ఒప్పుకొనినప్పుడు మోషే యూదా యొక్క వినయమును బయలుపరచాడు. తరువాత దేవుడు యూదాకు కవలలైన, పెరెసును, జెరహును ఇచ్చాడు కాబట్టి యూదా యొక్క పశ్చాత్తాపమును దేవుడు అంగీకరించాడని స్పష్టమవుతుంది.

44:14-34లో పితరులు ఐగుప్తుకు చేసిన రెండవ ప్రయాణములో యూదా నాయకత్వము మీదికి మోషే మరొకసారి దృష్టిని మళ్లించాడు. బెన్యామీను వెండి గిన్నెను దొంగిలించాడను ఆరోపణ మోపబడినప్పుడు, యూదా యోసేపు సన్నిధిలో ముందుకు వచ్చి కరుణించమని వేడుకున్నాడు. అతడు తనను మరియు అతని సహోదరులను యోసేపు యొక్క “దాసులు” అని సంబోధిస్తూ వినయముతో మాట్లాడాడు. “దేవుడే నీ దాసుల నేరము కనుగొనెను” అని ఒప్పుకొనుట ద్వారా తాను మరియు అతని సహోదరులు చేసిన కార్యములకు పశ్చాత్తాపమును వెళ్లబుచ్చాడు. బెన్యామీను కనానుకు తిరిగివెళ్లని పక్షమున “[తన] తండ్రికి కలుగు అపాయమును” గూర్చి చెప్పుట ద్వారా అతడు తన తండ్రిని గౌరవించాడు. మరియు “ఆ బాలుని స్థానములో” ఐగుప్తులో నిలిచియుండిపోవుటకు అతడు ధైర్యముతో ఒప్పుకున్నాడు.

మరియు చివరికి, 49:1-28లో, యాకోబు చివరి ఆశీర్వాదములను ఇచ్చు సమయమున మరొకసారి యూదా ముందుకు తీసుకొనిరాబడ్డాడు. 8-12 వచనాలలో, యూదా మరియు అతని గోత్రము ఎనలేని నాయకత్వ స్థానమును అధిరోహిస్తుందని యాకోబు ప్రకటించాడు. మరియు ఒక దినమున యూదా గోత్రము ఇశ్రాయేలు యొక్క రాజత్వ గోత్రముగా మారుతుంది. ఆది. 49:8-10లో యాకోబు పలికిన మాటలను వినండి:

> యూదా, నీ సహోదరులు నిన్ను స్తుతించెదరు నీ చెయ్యి నీ శత్రువుల మెడమీద ఉండును నీ తండ్రి కుమారులు నీ యెదుట సాగిలపడుదురు... షిలోహు వచ్చువరకు యూదా యొద్దనుండి దండము తొలగదు అతని కాళ్ల మధ్యనుండి రాజదండము తొలగదు ప్రజలు అతనికి విధేయులైయుందురు (ఆదికాండము 49:8-10).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యూదా “సహోదరులు [అతనిని] స్తుతించెదరు” అను మాటను ఇక్కడ గమనించండి. అతడు తన “చేతిని [తన] శత్రువుల మెడ మీద” పెడతాడు, అనగా అతనిని వ్యతిరేకించు ప్రతి ఒక్కరిని అతడు జయిస్తాడు. మరియు యూదా “తండ్రి యొక్క కుమారులు” — అనగా తన సహోదరులు — “[అతని] యెదుట సాగిలపడతారు.” అతడు ఇంతకు ముందు చేసిన పాత్రాభినయములకు అనుగుణంగానే, యూదా గోత్రము ఇశ్రాయేలులోని ఇతర గోత్రముల మీద అధికారమును కలిగియుంటుంది అని మోషే సూచించాడు.

మరియు రాజత్వమునకు చిహ్నములైన “దండము” మరియు “రాజ దండము”ను యూదా వారసులు పట్టుకొనియుంటారను విషయమును గమనించుట కూడా చాలా ప్రాముఖ్యమైయున్నది. “షిలోహు వచ్చువరకు [మరియు] ప్రజలు అతనికి విధేయులై యుండు” వరకు యూదా రాజత్వ కుటుంబము కొనసాగుతుంది.

యూదా వారసుడు సర్వలోకమునకు రాజు అవుతాడనే సత్యమునకు స్పష్టమైన లేఖన ఉదాహరణను ఆది. 49:10లో మనము మొదటిసారి చూస్తాము. ఇది దావీదు కుటుంబమునకు చెందిన మెస్సీయకు స్పష్టమైన సూచనగా ఉన్నది. ఆది. 12:3లో దేవుడు అబ్రాహాముకు వాగ్దానము చేసిన “భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును” అను మాటలను ఈ భవిష్యత్ రాజు నెరవేర్చుతాడు. ఈ రాజు ద్వారా, దేవుని రాజ్యము సమస్త లోకమునకు చేరుతుంది. మరియు యూదా గోత్రమునకు చెందిన ఈ గొప్ప రాజు ఎదుట “దేశముల ప్రజలు విధేయులవుతారు.”

ఆ లోకములో నివసించిన యూదాను వారి లోకములో నివసించిన వాస్తవిక ప్రజల ఎదుట మోషే ఎందుకు ఘనపరచాడు అను విషయమును అర్థము చేసుకొనుట అంత కష్టమైన పని కాదు. యూదా యాకోబు యొక్క మొదటి కుమారుడు కాదు, మరియు సాధారణముగానే అతడు అట్టి ప్రాముఖ్యతను పొందియుండలేదు. కాబట్టి, జాతీయ ఐక్యతను బలపరచుటకు యోసేపు మరియు అతని సహోదరులను గూర్చి మోషే వ్రాస్తూనే, యూదా గోత్రమును దేవుడు ఈ విధంగా ఘనపరిచాడు అను సత్యమును దృష్టిలో ఉంచుకొని ఈ ఐక్యతను వారు కాపాడుకోవాలని కూడా అతడు ఆశించాడు.

యూదా పొందిన ఘనత నేటి లోకములో క్రీస్తు అనుచరులకు కూడా అనేక అంతర్భావములను కలిగియున్నది. కాని వీటన్నిటి మధ్యలో ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే, యూదా గోత్రములో నుండి దేవుడు సర్వోన్నతమైన రాజును వాగ్దానము చేశాడు. మరియు ఈ వాగ్దానము సంపూర్ణ నీతిగల దావీదు కుమారుడైన యేసులో నెరవేర్చబడింది, ఆయన సర్వలోకమునకు రారాజు. రాజ్యము యొక్క ఆవిష్కృతములో యేసు పరలోకమందు సింహాసనాసీనుడైయ్యాడు. ఆయన శత్రువులు అందరు పాదముల క్రింద ఉంచబడు వరకు ఆయన రాజ్యము యొక్క కొనసాగింపులో పాలించుచున్నాడు. మరియు ఆయన రాజ్యము యొక్క నెరవేర్పులో, ఆయన నూతన సృష్టిని నిత్యము పాలిస్తాడు.

యూదా మరియు అతని వారసుల మీద దృష్టిపెట్టుట ద్వారా ఇశ్రాయేలులోని జాతీయ ఐక్యతను మోషే ఎలా ఉద్ఘాటించాడో చూశాము గనుక, ఆదికాండములోని ఈ భాగములో యోసేపు మరియు అతని వారసుల యొక్క ప్రాముఖ్యతను ఇప్పుడు పరిశీలించుదాము.

యోసేపు మరియు అతని వారసులు. మనము ఇంతకు ముందు చూసినట్లు, ఆదికాండము 37:2-50:26లో యోసేపు ప్రధానమైన పాత్రగా ఉన్నాడు. కాని, తన సహోదరులకు భిన్నముగా, యోసేపు ఈ అధ్యాయములలో బహుగా హెచ్చించబడ్డాడు. వాస్తవానికి, యోసేపు ప్రవర్తనలోని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బలహీనతను మోషే ఒకసారి మాత్రమే ఆరంభ ఉపాఖ్యానములో సూచించాడు. యోసేపు తన సహోదరులకు కోపము పుట్టించాడు అని 37:2-11లో మనము చదువుతాము. అతడు వారిని గూర్చి తన తండ్రి దగ్గర తప్పుగా మాట్లాడాడు మరియు భవిష్యత్తును గూర్చి అతడు చూసిన కలలను బట్టి అతిశయపడ్డాడు. అయితే ఈ ఒక్క ప్రతికూల లక్షణము కూడా చాలా చిన్నదిగా ఉన్నది. మరియు 2వ వచనములో యోసేపు కేవలం "పదిహేడు సంవత్సరముల" వయస్సు గలవాడు అని చెప్పుట ద్వారా దీనిని కూడా మోషే చిన్నది చేశాడు.

ఈ చిన్న బలహీనత యొక్క సూచన మినహా, యోసేపు పూర్తిగా భావార్థకముగా పరిచయం చేయబడ్డాడు. యోసేపు పోతీఫరును నమ్మకముగా సేవించాడు. అతడు పోతీఫరు భార్యను ప్రతిఘటించాడు. అతడు ఫరోకు చేసిన సేవలో ఎలాంటి తప్పిదములు లేవు. తన సహోదరులు అతని యొద్దకు వచ్చినప్పుడు అతడు వారిని జ్ఞానముతో పరీక్షించాడు. వారు అతనికి చేసిన కీడు తరువాత కూడా అతడు వారి పట్ల మృదు స్వభావమును కనుపరచాడు. అతడు తన తండ్రి పట్ల మరియు బెన్యామీను పట్ల ప్రేమను కనుపరచాడు. ఐగుప్తులో నాయకునిగా అతడు అనేక దేశములను ఆశీర్వదించాడు. ఇవి మరియు అనేక ఇతర మార్గములలో, ఆది. 49:26లో యాకోబు అతనిని వర్ణించిన విధముగానే మోషే యోసేపును గూర్చి వ్రాశాడు. యోసేపు "తన సహోదరుల మధ్య రాకుమారుడు."

ఇప్పుడు నిజాయితీగా మాట్లాడితే, యోసేపు తన జీవితములో అనేకసార్లు పాపము చేసియుంటాడని మన సామాన్య అనుభవము ద్వారా మనందరికీ తెలుసు. యేసు మినహా, ప్రతి యుగములోను, ప్రతి ఒక్కరి జీవితములోను ఇలానే జరిగింది. కాబట్టి, మోషే యోసేపును గూర్చి ఇంత భావార్థకముగా ఎందుకు వ్రాశాడు? దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి? ఇశ్రాయేలు గోత్రముల మధ్య దేవుడు యోసేపుకు మరియు అతని వారసులకు విశేషమైన ప్రాముఖ్యతను ఇచ్చాడు అను వాస్తవములో దీనికి జవాబు దాగియున్నది.

ఆది. 48:1-22లో యోసేపు కుమారుల కొరకు చేయబడిన ఒక విశేషమైన ఏర్పాటులో యోసేపు మరియు అతని వారసుల యొక్క ప్రాముఖ్యత మొదటిసారి కనిపిస్తుంది. ఈ వచనములలో, యాకోబు యోసేపు కుమారులైన ఎఫ్రాయిము మనష్షేలను తన సొంత కుమారులైనట్లు దీవించాడు. 1 దిన. 5:1 ప్రకారం, రూబేను అగమ్యాగమన పాపమును చేశాడు కాబట్టి జ్యేష్ఠ కుమారునిగా తన స్థానమును కోల్పోయాడు. కాబట్టి, యాకోబు ఎఫ్రాయిము మనష్షేలను తన సొంతవారిగా దత్తతు తీసుకున్నప్పుడు, యాకోబు యొక్క జ్యేష్ఠ కుమారునిగా యోసేపు రెండింతల భాగమును పొందుకున్నాడు.

48:13-20లో యాకోబు మనష్షే స్థానములో ఎఫ్రాయిమును దీవించినప్పుడు ఈ ఏర్పాటులోని అత్యంత ఉత్సాహకరమైన భాగము కనిపిస్తుంది. యాకోబు యొక్క కుడి హస్తము, అనగా ఎక్కువ ఆశీర్వాదములు కలిగియున్న హస్తము, మనష్షే తల మీద ఉండునట్లు యోసేపు జాగ్రత్తగా తన కుమారులను యాకోబు ఎదుట నిలబెట్టాడు. అలా చేసినప్పుడు, యాకోబు యొక్క ఎడమ చెయ్యి, అనగా తక్కువ ఆశీర్వాదములు ఉన్న చెయ్యి, ఎఫ్రాయిము యొక్క తల మీద ఉంచబడుతుంది. మనష్షే యోసేపు యొక్క జ్యేష్ఠ కుమారుడు కాబట్టి ఈ ఏర్పాటు సమంజసముగానే ఉన్నది. కాని ఎలాంటి వివరణ లేకుండా, యాకోబు తన చేతులు చాచునప్పుడు ఎడమ చేయి మనష్షే మీద పడునట్లు మరియు కుడి చేయి ఎఫ్రాయిము మీద పడునట్లు తన చేతులను మార్చాడు. యోసేపు దీనిని బట్టి అసంతృప్తి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చెంది మనష్షేకు ఎక్కువ ఆశీర్వాదము కలుగునట్లు యాకోబు చేతిని మార్చుటకు ప్రయత్నించాడు. అయితే తరువాత ఆది. 48:19లో ఏమి జరిగినదో వినండి:

> **అయినను అతని తండ్రి ఒప్పక అది నాకు తెలియును, నా కుమారుడా అది నాకు తెలియును; [మనష్షే] ఒక జన సమూహమై గొప్పవాడగును గాని యితని తమ్ముడు [ఎఫ్రాయిము] ఇతని కంటె గొప్పవాడగును, అతని సంతానము జనముల సమూహమగునని చెప్పెను (ఆది. 48:19).**

లేక మరొకమాటలో, "వారు స్వయంగా ఒక దేశమవుతారు." ఎఫ్రాయిము మనష్షే కంటే సంఖ్యలోను ఖ్యాతిలోను బలమును పొందుకొనెనని సంఖ్యా. 2:18-21 మరియు ద్వితీ. 33:17 వంటి వాక్యభాగములు సూచిస్తాయి. వాస్తవానికి, ఎఫ్రాయిము యొక్క ఆధిపత్యము ఎంత గొప్పదైయ్యింది అంటే, రాజ్యము విభజించబడిన కాలములో, ఉత్తర ఇశ్రాయేలు దేశము చాలా సార్లు "ఎఫ్రాయిము" అని సంబోధించబడేది.

ఇప్పుడు, ఆధునిక క్రీస్తు అనుచరులకు ఇదంతా అంత ఔచిత్యమైనదిగా అనిపించకపోవచ్చు. యోసేపు మరియు అతని సహోదరుల లోకములో ఎఫ్రాయిముకు ఇవ్వబడిన ఊహించని ప్రాముఖ్యత వారి లోకములోని మోషే యొక్క మొదటి శ్రోతలకు విశేషముగా ప్రాముఖ్యమైయుండిన దేవుడు నిర్ణయించిన ఏర్పాటును చూపింది. మోషే ఆదికాండమును వ్రాయుచుండగా, దేశము యొక్క నాయకత్వమును తన పరిచారకుడైన యెహోషువకు ఇచ్చుటకు మోషే సిద్ధపడుచున్నాడు. అయితే యెహోషువ మోషే అహరోనుల వలె లేవీ గోత్రమునకు చెందినవాడు కాదు. అతడు రాజ గోత్రమైన యూదా గోత్రమునకు చెందినవాడు కూడా కాదు. యెహోషువ దేవుడు ఇతరులందరి కంటే ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చి దీవించిన ఎఫ్రాయిము గోత్రమునకు చెందినవాడు. ఫలితంగా, తాను ఎన్నుకొనిన నాయకత్వ వారసుని ఆమోదించుటకు మోషే ఎఫ్రాయిమును ఎత్తి చూపాడు. యెహోషువ మరణము తరువాత మాత్రమే యూదా గోత్రము ప్రాముఖ్యతలోనికి ఎదిగింది. ఎఫ్రాయిము గోత్రమునకు చెందిన యెహోషువ దేశమును వాగ్దాన భూమిలోనికి నడిపించాడు.

క్రీస్తు యొక్క ఆధునిక అనుచరులముగా, యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతములోని ఈ కోణము మన లోకములో దేవుడు నిర్ణయించిన విభిన్నమైన ఆశీర్వాదములను మరియు పాత్రలను గుర్తించునట్లు మనకు పిలుపునిస్తుంది. తన రాజ్యము యొక్క ఆవిష్కృతములో, యేసు తన ప్రజలను అనేక వరములతో దీవించాడు. ఆయన కొందరిని అపొస్తలులుగాను, ప్రవక్తలుగాను, బోధకులుగాను, మరియు ఇతరులుగాను నియమించాడు. ఆయన వేర్వేరు ప్రజలను వేర్వేరు బాధ్యతల కొరకు మరియు యోగ్యతల కొరకు పిలచాడు. క్రీస్తు తన ప్రజలను విడదీయుట కొరకుగాక, వారిని ఐక్యపరచుటకు ఈ భిన్నత్వమును స్థాపించాడు. మరియు క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపులో, పరిశుద్ధాత్మ ఆయనకు తోచిన విధముగా వరములను కుమ్మరిస్తాడు. మరియు నెరవేర్పులో కూడా, క్రీస్తును వెంబడించినవారిని దేవుడు గౌరవించు విధానములలో కూడా మనము భిన్నత్వమును చూస్తాము. యోసేపు మరియు అతని సహోదరుల వృత్తాంతమును మనము మన లోకమునకు అనువర్తించుచుండగా, ప్రతి యుగములో దేవుడు తన ప్రజల మధ్య అభిషేకించిన విభిన్నతను మనము గౌరవించాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ముగింపు

యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన ఈ పాఠంలో, ఆదికాండములోని ఆఖరి ప్రధానమైన భాగము యొక్క నిర్మాణమును మరియు విషయములను మనము చూశాము. మరియు ఆదికాండములోని మునుపటి భాగములలో కనిపించు వాటితో సహా కొన్ని ముఖ్య అంశములను తెలియపరచుటకు మోషే ఈ అధ్యాయములను ఎలా ఉపయోగించుకున్నాడో మనము చూశాము మరియు ఈ అధ్యాయములలో ఇశ్రాయేలు దేశము యొక్క ఐక్యత మరియు భిన్నత్వము మీద మోషే విశేషమైన ఉద్ఘాటనను ఏ విధంగా ఉంచాడో కూడా చూశాము.

యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతము ఇశ్రాయేలు యొక్క పితరులకు ఒకరితో ఒకరు సమాధానముతో నివసించుట ఎంత కష్టమైనదో బయలుపరుస్తుంది. కాని చివరికి, దేవుడు వారి మధ్య నిలచియుండు బంధములను స్థాపించాడు. వైరస్యము, సమాధానపడుట మరియు సామరస్యమును గూర్చిన ఈ వృత్తాంతము ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములకు పశ్చాత్తాపపడుటకు మరియు ఆ దినములలో దేవుని ప్రజలుగా ఐక్యత కలిగియుండుటకు పిలుపునిచ్చుటకు వాస్తవానికి వ్రాయబడినవి. మరియు నేడు విభజనను ఎదురించి క్రీస్తు అనుచరులముగా మన మధ్య ఉనికిలో ఉన్న ప్రేమ బంధములను బలపరచుటకు అది మనకు పిలుపునిస్తుంది. క్రీస్తు శరీరముగా, మనము క్రీస్తు స్వాస్థ్యములో పాలివారమైయున్నాము. మరియు లోకమంతటా ఆయన మహిమగల రాజ్యము నిమిత్తము నేడు దేవుని ప్రజల యొక్క ఐక్యత కొరకు మనలను మనము ఏ విధంగా అంకితం చేసుకోవాలో నేర్చుకొనుటకు యోసేపు మరియు అతని సహోదరులను గూర్చిన వృత్తాంతము మనకు ఎనలేని నడిపింపునిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.